గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

సంపుటి 8 • సంచిక 7 • అక్టోబర్ 2025 • వెల రూ.18/-

# తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

భావనలు

హార్దిక
దీపావళి
శుభాకాంక్షలు



# గొప్ప వ్యక్తులు

## ప్రత్యేక సంచిక


LINEN PARK®
DHOTIS • SHIRTS • TROUSERS • FABRICS
by
RAMRAJ
Crafted to Dominate with comfort, style and pure class
STORE LOCATION
Available at Ramraj Showrooms And All Leading Textile Shops

గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి


ఎటువంటి పరిస్థితులలో నైనా నియమాలను అతిక్రమించకుండా జీవిస్తూ
అందరికీ అత్యుత్తమ ఉదాహరణగా ఉంటుండే
గౌరవనీయులైన వ్యక్తులను అనుసరిస్తూ
జీవితంలో ఉన్నతిని పొందేందుకు దారి చూపించే

# గొప్ప వ్యక్తులు

## ప్రత్యేక సంచిక



అనే ఉపయుక్తమైన పుస్తకాన్ని మీకు అందించడాన్ని
గర్వంగా భావిస్తున్నాము.



# గౌరవనీయులకు...

నమస్కారం.

మన సంతోషానందాలను ఇతరులు తీర్మానించేందుకు అనుమతించకుండా, ఎట్టి పరిస్థితులలోనైనా మానసికతృప్తితో ముందుస్తు ఉదాహరణలుగా ఉంటుండే మనుషులను 'గొప్ప వ్యక్తులు'అని అంటుంటారు. చీకటి వెలుగులతో కూడిన జీవితంలో ఎటువంటి పరిస్థితులలోనైనా 'ఎలాంటి లోపం లేదు' అనేవిధంగా సంపూర్ణమైన జీవితాన్ని జీవిస్తుంటారు. తమ స్థాయి దిగజారుతున్నప్పుడు కూడ ఇతరులకు ఎటువంటి చెడు జరుగకుండా చూసుకుంటుంటారు. కాల్చుతున్న కొలదీ మెరుగులీనుతుండే బంగారంలాగ ఎటువంటి క్లిష్ట పరిస్థితులలోనైనా తమ వదనాలలో సంతోషానందాలను ప్రతిఫలిస్తుండే మంత్రశక్తి వారి దగ్గర ఉన్నది. చరిత్రలో, సాహిత్యరంగంలో మాత్రమే కాకుండా, మన దైనందిన జీవితంలో ఇలాంటి గొప్ప వ్యక్తులను చూసేందుకు కుదురుతుందనే విషయాన్ని ఆటోను నడుపుతున్న ఒక పెద్దాయనను గురించి విన్నప్పుడు గ్రహించడం జరిగింది.

రాత్రి 11 గంటలకు పైన ఒకతను ఆటో కోసం ఎదురుచూస్తూ నిలబడివున్నాడు. పలువురు నాలుగింతల కూలీడబ్బులను అడగ్గా, సరైన కూలీని అందుకునే ఆటో డ్రైవర్ కోసం సదరు ప్రయాణీకుడు వేచియున్నాడు. అర్ధరాత్రి సమయం దగ్గర పడుతున్నకొలదీ ఆటో ఛార్జీలు పెరుగుతూనేవున్నాయి. ఆ తరువాత రానున్న ఆటో డ్రైవర్ అడిగిన ఛార్జ్‌ను చెల్లించి వెళ్ళామనే నిర్ణయానికి వచ్చిన సమయంలో, సుమారు 70 యేళ్ళ పెద్దాయన ఆటోను నడుపుకుంటూ వచ్చాడు.

తను వెళ్ళాల్సిన ప్రదేశం గురించి చెప్పగానే, 'మీటర్ ఆన్ చేస్తాను. రాత్రి సమయం కాబట్టి ఒకటిన్నర శాతం అధికంగా కూలీని ఇవ్వండి' అంటూ ఆశ్చర్యపరిచాడు. రాత్రిపూట ఆటోను నడుపుతూ కృషి చేస్తున్నాడనే విషయం, న్యాయసమ్మతమైన ధరను అడుగుతున్నాడనే విషయం ఆ ప్రయాణీకుని సంభ్రమాశ్చర్యాలలో ముంచేసింది.

అతనితో ప్రయాణీకుడు మాట్లాడుతుండగా, ఘనత వహించిన సాధారణ మనిషిని మనం గుర్తించేవిధంగా చేస్తుంది. "ఈ వయస్సులో రాత్రిపూట ఎందుకు పని చేస్తున్నారు? చాలామంది మూడింతలు కూలీని అడుగుతుండగా, మీరు మాత్రం న్యాయసమ్మతమైన ధర లభిస్తే చాలనుకుంటున్నారే?" అని ప్రశ్నించాడు ఆ ప్రయాణీకుడు.

"46 సంవత్సరాలుగా ఆటోను నడుపుతున్నాను. పెళ్ళయిన 18 సంవత్సరాల తరువాత వరప్రసాదంలాగా ఒక కుమారుడు జన్మించాడు. ఆటో నడుపుతూ, నానావిధాలైన కష్టాల మధ్య పిల్లాడిని చదివించాను. తను కూడ చక్కగా చదివి, మంచి ఉద్యోగంలో చేరాడు. తనకు ఇష్టమైన అమ్మాయితో పెళ్ళి చేశాము. నాకూ, నా భార్యకు వయస్సు పైబడిన కాలంలో కొడుకు, కోడలు, మనుమలు, మనుమరాళ్ళతో కలసి సంతోషంగా ఉండాలనే ఆశ ఉంది.

అయితే, మా కోడలు మాతోపాటు కలసివుండటం ఇష్టపడలేదు. తల్లిదండ్రులు, భార్య మధ్య సమస్యలను చూస్తూ, మా కుమారుడు పడుతుండే ఆందోళనను చూసేందుకు కష్టముగా అనిపించింది. ఎందరో దేవుళ్ళకు మొక్కి, కనిపెంచిన కుమారుడు సంతోషంగా ఉండేందుకు మనవంతు తోడ్పాటును అందించాలి. తన కష్టాలకు మనం కారణకర్తలుగా ఉండకూడదు కదా? కష్టపడి పెంచిన తల్లిదండ్రులను వయస్సుపైబడిన కాలంలో విడిగా వదలిపెట్టి వెళ్ళేందుకు మా అబ్బాయికి మనసొప్పలేదు. అందుకే మేమే 'మీరు విడిగా ఉండండి'అని చెప్పాము.

కొన్నిరోజుల తరువాత నా భార్య పక్షవాతములో మంచానికి అతుక్కుపోయింది. నేను పడిపోయినప్పుడు నన్ను లేపి నిలబెట్టిన ఆమె కాళ్ళూ చేతులూ కదలకుండా ఉండిపోయాయి. ఇకమీదట ఆమెను జాగ్రత్తగా చూసుకోవడం నా బాధ్యత. అందుకే కదా, ఆ దేవుడు నా కాళ్ళూ చేతులు చక్కగా ఉండేవిధముగా అనుగ్రహిస్తున్నాడు. అందుకే పగలంతా నా భార్యకు తగిన సేవలను అందించి, రాత్రి ఆమె నిద్రపోయిన తర్వాత ఆటోను నడుపుతుంటాను. జీవితం 'ఆహా...ఓహో'అంటూ లేనప్పటికీ, ఉండేందుకు ఇల్లు, ధరించేందుకు దుస్తులు, తినేందుకు తిండిని ఈ ఆటో అందిస్తోంది.

600 రూపాయలు లభిస్తే, ఆరోజు సవారిని ముగించి, ఇంటికి చేరుకుంటాను. మా ఇద్దరికీ ఆ డబ్బులు చాలు. కొన్ని కొన్ని రోజులలో 300, 400 రూపాయలు దొరకడమే పెద్ద విషయం. దొరికిన డబ్బులతో ఇంటికి చేరుకుంటాను"అని నవ్వుతూ చెప్పిన ఆ పెద్దాయన, తన జీవితంలో ఎదురవుతుండే కష్టాలను దాటుకుని ఎలా నవ్వులను చిందించగలుగుతున్నాడని ఆశ్చర్యపడ్డాడు ఆ ప్రయాణీకుడు.



“మీ అబ్బాయి మీకు డబ్బుపరంగా సాయం చేయడం లేదా?” అని అడిగినందుకు, “ఇచ్చినా, ఇవ్వకపోయినా మా అబ్బాయి ఎప్పటికీ మహారాజే. ఎన్నెన్నో గుడులకెళ్ళి, ప్రార్థనలు చేసి, ఆ భగవదనుగ్రహంతో పొందిన పిల్లాడు. తను పుట్టినప్పుడు చేతుల్లో పెట్టుకున్నప్పుడు, “దేవుడా, ఈ నా బిడ్డ ఎటువంటి కష్టాలు లేకుండా సంతోషంగా జీవించాలి. తన కష్టాలన్నింటినీ నాకు అందించు”అని మొక్కుకున్నాను. ఏవో కొన్ని సమస్యల వలన తల్లిదండ్రులను చూసుకోలేకపోతున్నప్పుడు తిట్టడం సబబా? మేము ఆ దేవుడిని మ్రొక్కుకుని పిల్లాడిని పొందాము. తనను గారాబంగా పెంచాము. అవన్నీ మా మానసిక ప్రశాంతత కోసం చేశాము. ఇప్పుడు పెరిగి పెద్దవగానే, ‘నీకోసం మేము ఇన్నింటిని చేశాము. కాబట్టి నువ్వు కూడ మాకోసం ఇవన్నీ చేయాలి’అని ఎదురుచూడటం సరైనదేనా? ఈ వయస్సులో కూడ కష్టించి పని చేసేందుకు తగిన శక్తిని అందిస్తోన్న ఆ దేవుడికి కృతజ్ఞతలను తెలియజేస్తూ, మిగతా జీవితకాలాన్ని ప్రశాంతంగా గడిపితే చాలదా?”అంటూ అదే చిరునవ్వుతో జవాబిచ్చిన పెద్దాయన యొక్క గొప్పతనాన్ని అవగతం చేసుకున్నాడు ఆ ప్రయాణీకుడు.

ఇటువంటి వ్యక్తుల జీవితగాథలకు చరిత్రలో స్థానం లభించకపోవచ్చు. అయితే, ఎటువంటి క్లిష్ట పరిస్థితినైనా ఒక సమస్యలాగ చూడకుండా, దానినొక అవకాశంలాగ మార్చుకునే గొప్ప లక్షణం, ఇతరులను నమ్ముతూ ఎదురుచూడకుండా శ్రమించి జీవించడం ద్వారా పొందుతుండే ఘనత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. నెలకు 10 వేల రూపాయలను కూడ సంపాయించలేకపోతుండే పారిశుధ్య కార్మికుడు, దారిలో దొరికిన కొన్ని లక్షల రూపాయలను పోలీస్ స్టేషన్‌లో అందించాడు...బస్సులో నగలసంచిని మరచిపోయి వదలిపెట్టిన వ్యక్తులను వెదికి పట్టుకుని, వారికి, వారి యొక్క నగలసంచిని అందించిన బస్సు డ్రైవర్... ఇలాంటి వార్తలను చదువుతున్నప్పుడు ఆ గొప్ప వ్యక్తులకు శిరస్సు వంచి నమస్కరించాలని అనిపిస్తుంటుంది. మానవజాతి నీతి నియమాలపట్ల నమ్మకాన్ని కలిగివుండేందుకు, తమను దూతలుగా మార్చుకున్నారు సదరు ఘనత వహించిన వ్యక్తులు.

తనకు ఆర్థికపరమైన అవసరం ఉన్నప్పటికీ, ఆరోజు అర్ధరాత్రి పయనానికి న్యాయమైన కూలీని అందుకునే పద్ధతే ఆ పెద్దాయన సంతోషానందాలకు, మానసిక తృప్తికి పునాది. అత్యుత్తమ తండ్రిగా, అత్యుత్తమ భర్తగా, వాడకందారులతో నిజాయితీగా ఉంటుండే అత్యుత్తమ కృషీవలునిగా, అన్ని కోణాలలో ఘనత వహించిన జీవితంలో సంతోషానందాలకు లోపం ఎలాగ ఉంటుంది?

చీకటిని ఎదిరించి నిలబడుతూ వెలుగుతుండే దీపజ్యోతిలాగ, ఇటువంటి ఘనత వహించిన వ్యక్తులు, మన మనస్సులలో నమ్మకం అనే దీపాన్ని వెలిగిస్తుంటారు. ఇది దీపావళి పండుగ వేడుక సమయం. మా యొక్క గౌరవనీయులైన వాడకందారులకు, ప్రక్కబలంగా ఉంటోన్న ప్రియమైన చేనేత కార్మికులకు, ఘనత వహించిన వస్త్రవ్యాపారులకు, మాతో కలసి కృషి చేస్తోన్న ప్రియమైన ఉద్యోగులు, ప్రియమైన కార్మికులు, ‘తేటతెలుపు’ పాఠకులైన మీకు అంటూ అందరికీ తీయనైన దీపావళి శుభాకాంక్షలు. మన మనస్సులో నమ్మకం అనే దీపం వెలుగులను విరజిమ్మాలి. మన ఇళ్ళల్లో సంతోషానందాలు ఉప్పొంగాలి.



**గురుకృప**

**సర్వేజనా సుఖినోభవంతు!**

**కె.ఆర్. నాగరాజన్**

The Culturepreneur **వ్యవస్థాపకులు – రామ్‌రాజ్ కాటన్**

# ఉన్నతమైన వ్యక్తిలాగ మారిపోండి!

‘నా హృదయాన్ని తెరిచి చూపించేదా?’అంటూ కొంతమంది వినోదభరితంగా చెబుతుంటారు. ‘నా హృదయంలో నువ్వే ఉన్నావు’అని చూపించేందుకు ఈవిధంగా మనస్సు విప్పి మాట్లాడుతుంటారు. నిజం చెప్పాలంటే, ఎవ్వరూ ఆవిధంగా హృదయాన్ని తెరిచి చూపించేందుకు కుదరదు. ఆవిధంగా చూపించగలిగినట్లయితే, ఎలాగ ఉంటుందనే విషయాన్ని కల్పనాయుతంగా చెప్పిన కథ ఇది.

ఒక గ్రామంలో హుషారైన ఒక యువకుడు ఉన్నాడు. అందంగా, ఆరోగ్యంగా ఉంటుండే అతనికి ఎటువంటి దురలవాటు లేదు. రోజూ పద్ధతి ప్రకారం శారీరక వ్యాయామాన్ని చేస్తూ, కఠోరశ్రమను చేస్తూ శరీరాన్ని బలిష్ఠంగా ఉంచుకుంటున్నాడు.

ఆ గ్రామంలో ఓ ఉత్సవం జరుగుతున్నప్పుడు గ్రామస్థులందరూ గుమిగూడారు. అప్పుడు ఆ యువకుడు హుషారుగా ముందుకొచ్చి నిలబడి, ‘‘ఈ ప్రాంతంలో చాలా అందమైన హృదయం నాదే’’అంటూ గర్వాతిశయంగా చెప్పాడు. తన హృదయాన్ని తెరిచి చూపించాడు. అది సున్నితముగా తళతళ మెరిసింది. ఎరుపు రంగులోనున్న ఆ హృదయం, చాలా అందముగా ఉంది. అక్కడున్న వాళ్ళందరూ, ‘‘అవును, నీ హృదయం చాలా అందమైనది’’అంటూ పొగిడారు.

అప్పుడు జనము మధ్యనున్న ఒక ముసలాయన, ‘‘లేదు, నా హృదయం స్థాయికి నీ హృదయం అందంగా ఉండేందుకు కుదరదు’’ అని అన్నాడు. ఆ యువకుడు కోపంతో రగిలిపోయాడు. ‘‘ఏది, నీ అందమైన హృదయాన్ని చూపించు’’అని అడిగాడు. వెంటనే ఆ ముసలాయన జనం ముందుకొచ్చి నిలబడి తన హృదయాన్ని తెరిచి చూపించాడు. అది ఆరోగ్యవంతంగా ఉన్నప్పటికీ, చక్కగా స్పందిస్తున్నప్పటికీ, అందముగా లేదు. చిరిగిన వస్త్రానికి వేర్వేరు రంగుల వస్త్రపు ముక్కలను కలిపి కుట్టినట్లుగా, అక్కడక్కడ వేర్వేరు రంగులతో ముక్కలను అంటించినట్లుగా ఉంది. కొన్నిచోట్ల పల్లాలు ఉన్నాయి. ఆ హృదయం సహజమైన ఆకృతిలో లేదు.

జనం బిగ్గరగా నవ్వారు. ఆ యువకుడు కూడ నవ్వాడు. ‘‘దీనిని అందమైన హృదయమని చెబుతున్నావా తాతా?’’అని ప్రశ్నించాడు.

గట్టిగా నిట్టూర్పును విడిచిన ఆ పెద్దాయన, ‘‘నా యువప్రాయంలో నా హృదయం నీ హృదయంలాగానే సున్నితంగా, తళతళమంటూ ఉంటుండేది. అయితే, నిజమైన అందాన్ని నేను ఆలస్యంగానే తెలుసుకున్నాను. ఆ తదనంతరం నేను అభిమానిస్తుండే ఎంతోమందికి హృదయపూర్వకంగా సాయాలను చేశాను. ప్రేమాభిమానాలను అందించాను. ఏమాత్రం పరిచయం లేనివారికి కూడ చేతనైనంత సాయాన్ని చేశాను. ప్రతిఫలాన్ని ఆశించకుండా నేను ప్రేమాభిమానాలను కురిపించినప్పటికీ, వారిలో చాలామంది నాపట్ల ప్రేమాభిమానాలతోనే ఉన్నారు. ఆవిధంగా నా హృదయాన్ని అందించి, అందుకు బదులుగా వారి హృదయాలను స్వీకరించి, అంటించుకున్నందు వలన నా యొక్క హృదయం ఆకృతి మారిపోయింది.

కొంతమంది నేను ప్రేమాభిమానాలతో ఎంత చేసినప్పటికీ, వారి నుంచి నాకు ఎలాంటి ఆప్యాయతానురాగాలు లభించలేదు. అందుకే నా హృదయంలో అక్కడక్కడ ఎత్తుపల్లాలు ఉన్నాయి. ఈ పల్లాలను చూస్తున్నప్పుడు వేదనగా అనిపించినప్పటికీ, నేను ఎక్కువమంది



ప్రేమాభిమానాలను అందించాననే విషయం మానసిక తృప్తిని అంది స్తోంది. అందుకే నేను సాయాలను చేయడాన్ని, ప్రేమాభిమానాలను పంచడాన్ని నిలిపివేయలేదు''అంటూ ముగించగానే, జనసందోహం నిశ్శబ్దంగా మారిపోయింది.

ఆ యువకుడు, ముసలాయనను కౌగిలించుకుని, ''ఈ ప్రపంచ ములో అందమైన హృదయం మీదే తాతా'' అని చెప్పాడు. తదనంతరం తన హృదయం నుంచి ఒక ముక్కను తీసి, వణుకుతున్న చేతులలో ఆ పెద్దాయన హృదయానికి అంటించాడు. ''ఇప్పుడే నా హృదయం చాలా అందంగా మారుతోంది''అని చెప్పాడు ఆ యువకుడు.



కల్పనాయుతమైన కథ అయినప్పటికీ, ఈ కథ మనకు అవగతం చేసే నీతి, అందరికీ ప్రక్కబలంగా ఉంటూ, ప్రేమాభిమానాలను కురిపిస్తూ పురోగతిని సాధించాలన్నదే! ఉన్నతమైన వ్యక్తిగా మారేం దుకు క్రింద సూచించిన విషయాలను పాటించండి...

- కోపావేశాలను, పగ తీర్చుకోవాలనే భావనలను మనస్సు నుంచి తరిమివేయండి. తప్పులు చేసినవారిని మన్నించడాన్ని అలవాటు చేసుకోండి. అందుకోసం, మిమ్మల్ని అవమానపరు స్తుండే మనుషులను సహిస్తూ ఉండాలనేమీ లేదు. వారి నుంచి దూరంగా వచ్చేయండి. నిరాశావహ భావనలను తరిమివేయండి. తద్వారా మీరు ఉన్నతమైన వ్యక్తిగా మారిపోతుంటారు.

- క్షమించడం లాగానే, మీరు ఏవైనా తప్పులు చేసినప్పుడు క్షమించమని అడిగేందుకు వెనుకాడవద్దు. ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం అంటూ ఏచోటనైనా దీనిని పాటించండి. బంధుమిత్రుల మధ్య ఈవిధంగా ఉండేందుకు వెనుకాడవద్దు. క్షమించమని అడుగు తున్నప్పుడే 'ఇకపై ఇటువంటి తప్పు జరుగదు'అనే మాటివ్వండి. మీ జీవితంలో ఎదురుపడుతుండే మనుషులందరూ మిమ్మల్ని గౌరవప్రదంగా చూస్తుంటారు. మీ గురించి కొంతమందిలోనున్న తప్పుడు అభిప్రాయాలు మాయమైపోతుంటాయి.

- మనం చేసే తప్పులకంటే, ఇతరులు చేస్తుండే తప్పులే మన కళ్ళముందు అధికంగా కనబడుతుంటాయి. నిజాలను నిక్కచ్చిగా చెప్పే మనిషిని అంటూ ఆ యా తప్పులను కఠినమైన పదజాలంతో ఎత్తిచూపుతూ విమర్శించవద్దు. ఒకరిలో తప్పులను చూసినప్పుడు, తను అడిగినప్పుడు మాత్రమే సున్నితమైన పదాలతో ఆ యా విషయా లను ఎత్తిచూపండి. ఆత్మీయ మిత్రులు మరియు ఆత్మీయ బంధువుల దగ్గర విమర్శలను కురిపించవద్దు. అప్పుడు కూడ అణకువతో ఉండాలి. ముఖ్యమైన విషయం, ఏ ఒక్కరిని గురించి తప్పుడు విష యాలను పరోక్షంగా మాట్లాడకూడదు.

- అందరితో ఆత్మీయంగా మాట్లాడండి. కొత్తగా పరిచయ మైనవ్యక్తులతో అణకువతో సంభాషించండి. 'ప్లీజ్', 'సారీ', 'థ్యాంక్స్' వంటి మాటలను అధికంగా ఉపయోగించండి. ఈవిధంగా అణకువతో ప్రవర్తించినందువలన మీరు ఏమీ తగ్గిపోవడం లేదు.

- సాయం అడిగేవారికి ఏమాత్రం సందిగ్ధత లేకుండా తగిన సాయాన్ని చేయండి. ఆత్మగౌరవం అని భావిస్తూ చాలామంది సాయాన్ని అడిగేందుకు వెనుకాడుతుంటారు. వారి యొక్క మాటల ద్వారా వారి యొక్క అవసరాలను గ్రహించి, అందుకు తగినవిధంగా సాయాన్ని చేయాలి.

- మంచి భావనలతో పలు సేవాసంస్థలు నిర్వహించబడు తున్నాయి. ఆ యా సంస్థలకు డబ్బు రూపేణా లేక శారీరక శ్రమ



రూపేణ తగిన సాయాన్ని చేయండి. వైద్యఖర్చుల కోసం అవస్థలు పడుతుండే వ్యక్తికి ధనరూపేణ సాయం చేయండి. అనాథాశ్రమాలకు ఆహార పదార్థాలు లేక దుస్తులను అందించవచ్చు. మీ ప్రాంతాన్ని శుభ్రపరుస్తున్న వారితో, మీకు సమయం లభించినప్పుడు కలసి పోతూ పరిసరాలను శుభ్రపరిచే పనులను చేయవచ్చు. మొక్కలను నాటవచ్చు. సమాజం కోసం చేస్తుండే పనులే మిమ్మల్ని ఉన్నత స్థాయికి చేరేవిధంగా చేస్తుంటాయి. ●



## నేనెవరో తెలుసా?

రోజర్ ఫెడరర్, మహత్తరమైన సాధనలు చేసిన టెన్నిస్ క్రీడాకారుడు. 20 సార్లు గ్రాండ్‌స్లామ్ పతకాలను గెలుచుకున్న చాలా గొప్ప సాధకుడు. ఇటీవల విశ్రాంతిని తీసుకోవడం మొదలుపెట్టిన ఆయన గురించి తెలియనివారు టెన్నిస్ ప్రపంచంలో ఉండరనేది నిజం. ఆయన జీవితంలో జరిగిన ఒక సంఘటన...

ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ పోటీలో పాల్గొనేందుకు ఆయన వెళ్ళాడు. క్రీడామైదానంలో శిక్షణను ముగించుకుని, లోపలనున్న లాకర్ గదిలో వస్తువులను పెట్టి, దుస్తులను మార్చుకుని ధరించి వచ్చేందుకు అతను వెళ్ళాడు. అయితే అక్కడున్న కాపలాదారుడు అతడిని లోపలకు వెళ్ళేందుకు అనుమతించలేదు. కారణం, క్రీడాకారులకు ఇవ్వబడుతుండే గుర్తింపుకార్డును రోజర్ ఫెడరర్ మరచి

## బాధ్యతను గ్రహించాలి!

థామస్ ఆల్వా ఎడిసన్ ప్రపంచంలోనే మొట్టమొదటగా, ఒక కొత్త ప్రయత్నంగా విద్యుత్తుతో వెలిగే బల్బును కనిపెట్టాడు. తన స్నేహితులకు, శాస్త్రవేత్తలకు ఆ బల్బును వెలిగించి చూపించేందుకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. ఆయన ప్రయోగశాలలోనున్న పైఅంతస్తులో ఆ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఎడిసన్, తన సహాయకునితో ఆ విద్యుత్ బల్బును పైఅంతస్తుకు తీసుకుని రమ్మని చెప్పాడు. అతను బల్బును తీసుకుని వస్తుండగా, ఆ బల్బు అతని చేతుల్లోనుండి కిందపడి పగిలిపోయింది. అక్కడున్న వాళ్ళందరూ దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆ సహాయకుడు భయంతో వణికిపోయాడు.

అయితే, ఎడిసన్ ఆందోళన చెందలేదు. కొన్నిరోజులలోనే మరలా ఒక విద్యుత్ బల్బును తయారుచేశాడు. మరలా సమావేశాన్ని ఏర్పాటు చేసి, తన సహాయకుడే ఆ బల్బును తీసుకుని వచ్చేవిధంగా చేశాడు. ''పోయినసారి బల్బును కింద పడేసి పగులగొట్టిన అదే వ్యక్తిని మరలా బల్బును తీసుకుని రమ్మని చెబుతున్నారే?''అంటూ కొందరు ఆశ్చర్యంతో ఎడిసన్‌ను అడిగారు. ''ఆ బల్బు కూడ మరలా పగిలిపోయినప్పటికీ, నేను మరలా ఇంకొక బల్బును తయారు చేయగలను. అయితే ఒక మనిషి యొక్క మనస్సును పగులగొట్టినట్లయితే, దానిని నేను సరిచేయలేను. అందుకే మరలా అతనికే ఆ పనిని అప్పగించాను. అతను తన బాధ్యతను గ్రహించి, చక్కగా పని చేస్తాడనే నమ్మకం నాకు ఉన్నది''అని వివరించాడు ఎడిసన్.

అప్పుడే ఎడిసన్‌కు విజయాన్ని అందించిన సహనం యొక్క ప్రాధాన్యతను; ఆయనకు తోటివారిపట్లనున్న నమ్మకాన్ని అవగతం చేసుకున్నారు.



## విలువ ఉన్నది!

ఒక గ్రామంలో ఒకతను వేటకుక్కను పెంచసాగాడు. ఊరుకు వెలుపల విడిగానున్న తోటలో అతని ఇల్లు ఉన్నది. ఆ ఇంటికి కాపాలా కాస్తుండటం ఆ వేటకుక్క యొక్క పని. గజదొంగలు కూడ ఆ కుక్క మొరుగుతూ అసురవేగంతో పరుగెడుతూ వస్తుండటాన్ని చూసి పరుగులు పెడుతుంటారు. ఆ కుక్క మొరుగుడు ఊరుకే వినబడుతుంటుంది.

ఒకరోజు ఆ వేటకుక్క తన పిల్లలతో ఊర్లోకి నడుచుకుంటూ వచ్చింది. దాని యజమాని ఆలయానికి రావడం వలన, అవి అతని వెంట వచ్చాయి. అప్పుడు వీధుల్లో తిరుగాడుతోన్న వీధికుక్కలు, ఆ వేటకుక్కను, దాని పిల్లలను చూడగానే మొరగడం మొదలుపెట్టాయి. వేటకుక్క వాటి అరుపులను విననట్లుగా ప్రశాంతంగా తన పిల్లలతోపాటు నడుచుకుంటూ వెళ్ళసాగింది. అయితే, ఆ వీధి కుక్కలు మొరగడాన్ని ఆపలేదు.

వీధికుక్కల అరుపులను వింటోన్న వేటకుక్క పిల్లలకు కోపం నషాళానికి అంటింది.

పోయి, తీసుకుని రాలేదు. ఆ కార్డు లేకుండా లోపలకు వెళ్లేందుకు కుదరదు.

రోజర్ ఫెడరర్ కోపంతో రగిలిపోలేదు. ''నేనెవరో తెలుసా? నన్నే అడ్డుకుంటున్నావా? నీకెంత ధైర్యం?!''అంటూ కేకలు వేయ లేదు. ''సరే, నాదే తప్పు''అని చెప్పి, క్రీడామైదానంలోనున్న తన సహచరులతో గుర్తింపు కార్డును తీసుకుని రమ్మని చెప్పి, ఆ తరువాత లోపలకు వెళ్ళాడు.

ఎక్కడైనా పోలీసులు, వాహనాన్ని నిలిపి 'లైసెన్స్ ఉందా?'అని అడిగినట్లయితే, భక్తజనుల రద్దీ అధికముగానున్న ఆలయములో వరుసను దాటుకుని వెళ్ళేవారిని అడ్డుకున్నప్పుడు, ''నేనెవరో తెలుసా?''అంటూ అధికార బలాన్ని చూపిస్తుండేవారు, తమను తాము గొప్పవారిగా భావిస్తుంటారు. నిజానికి వారిలో ఎటువంటి గొప్పతనం లేదు.



''అమ్మా, ఎవరైనా దొంగలు ఆయుధాలతో వస్తేనే, వాళ్ళను పెద్దగా అరుస్తూ తరిమివేస్తావు. ఈ సాధారణమైన కుక్కలు మనలను చూస్తూ హేళనగా మొరుగుతున్నాయి. ప్రశాంతంగా వస్తున్నావే? ఆ కుక్కలను కొరికి ముక్కలు ముక్కలు చేయవద్దా?''అంటూ తమ తల్లిని ప్రశ్నించాయి. ఆ వేటకుక్క ప్రశాంతంగా, ''ఇవి భయంతో, సందిగ్ధతతో మనలను చూసి మొరుగుతున్నాయి. వాటిని పట్టించుకోకూడదు. ఈ కుక్కలతో తగాదాపడటం మన పని కాదు. మన యజమానికి కాపలా కాస్తుండటమే మన ముఖ్యమైన పని. వేట కుక్కలమైన మనకు గొప్ప గౌరవం ఉంది. కాబట్టి మన గౌరవానికి తగినవిధంగా గౌరవప్రదమైన ప్రత్యర్థులతోనే మనం పోట్లాడాలి. ఈ కుక్కలను పట్టించుకోకూడదు''అంటూ జవాబిచ్చింది. మన విలువను గ్రహించినట్లయితే, ఉన్నత స్థానాన్ని అందుకోవచ్చు.

## పనిలో ఉంటుంది ఘనత!

ఒక దర్జీ (టైలర్) తన యొక్క దుకాణములో బట్టలను కుడుతున్నాడు. అతని కుమారుడు ప్రక్కనే కూర్చుని, తండ్రి చేస్తోన్న పనిని చూడసాగాడు.

ఆ దర్జీ ఒక కొత్త వస్త్రాన్ని తీసుకున్నాడు. దానిని తళతళ మెరుస్తోన్న కత్తెరతో ముక్కలుగా కత్తిరించాడు. తదనంతరం ఆ కత్తెరను తన పాదాల దగ్గరకు విసిరేసి, ఆ వస్త్రాన్ని కుట్టసాగాడు. కుట్టడం ముగియగానే చిన్న సూదిని తీసుకుని తన తలపైనున్న టోపికి గుచ్చి, భద్రంగా పెట్టుకున్నాడు.

కుమారుని మనసులో సందేహం. ''నాన్నా, కత్తెర ఖరీదైనది. అందమైనది. అరుదుగా కొన్ని కొన్ని దుకాణాలలో మాత్రమే దొరుకుతుంటుంది. దానిని అలక్ష్యంగా మీ కాళ్ళ దగ్గరకు విసిరేశారు. సూది చాలా చిన్నది. ధర తక్కువ. ఎక్కడైనా దొరుకుతుంది. కానీ, దానిని మీ టోపికి గుచ్చుకుని భద్రంగా పెట్టుకుంటున్నారు. ఎందుకు?''అని ప్రశ్నించాడు.

''నువ్వు చెప్పింది నిజమే. కత్తెర అందంగా, ఖరీదైనదిగా ఉన్నప్పటికీ, దాని పని కత్తిరించడం. అంటే విడగొట్టడం! కానీ, సూది చిన్నదిగా, తేలికైనదిగా ఉన్నప్పటికీ దాని యొక్క పని చేర్చడం. కత్తిరించబడిన వస్త్రాన్ని అదే కలుపుతుంటుంది. ఒకరి యొక్క విలువ, అతి పని ద్వారానే నిర్ణయించబడుతుంటుంది. అతని యొక్క రూపాన్నిబట్టి కాదు''అంటూ జీవన తత్త్వాన్ని చెప్పాడు ఆ తండ్రి. తండ్రి చెప్పిన విషయాన్ని చక్కగా అర్థము చేసుకున్న కుమారుడు, సంతోషించాడు. మంచినే చేద్దాం. మంచివాళ్ళుగా జీవించుదాం.



# ఇవ్వడమూ సంతోషం... పంచుకోవడమూ సంతోషం...



దానం చేసిన విషయాన్ని రహస్యంగా ఉంచుకోవాలని చెబుతుంటారు. 'ఇతరులకు దానం చేస్తున్నప్పుడు కుడి చేయి ఇచ్చినది, ఎడమచేయికి తెలియకూడదు'అంటూ ఒక సామెత. దానం చేయడంలో అది ముఖ్యాతిముఖ్యం. 'ఇతనికి నేను దానం చేస్తున్నాను'అంటూ గర్వాతిశయంతో ఒకతను దానం చేసినట్లయితే, దానిని స్వీకరించే వ్యక్తి కృంగిపోతుంటాడు. 'చేతులు చాపే స్థితికి చేరుకున్నామే'అనుకుంటూ వేదనలో మునిగిపోవడం జరుగుతుంటుంది. దానం చేసే వ్యక్తి ఆ విషయాన్ని గురించి అందరికీ చెప్పవచ్చు. అయితే, ఇతరుల మనస్సులలో కూడ దానం చేయాలనే భావనను ప్రేరేపించేవిధముగా ఆ విషయం ఉండాలి. 'నా సాయం వలన ఇతను జీవించగలుగుతున్నాడు'అనేవిధంగా ఉండకూడదు.

ఇటలీ దేశంలో వెనిస్ నగరానికి ప్రక్కనున్న ఒక గ్రామంలో, తను ప్రత్యక్షంగా చూసిన సంఘటనను గురించి మురళీధర్ గుప్తా అనే పారిశ్రామికవేత్త వ్రాసాడు. అతను, అతని స్నేహితుడు తేనీటిని సేవించేందుకు ఒక తేనీటి అంగడికి వెళ్ళారు. అప్పుడు ప్రక్కనున్న మేజాబల్ల ముందు వచ్చి కూర్చున్న ఆ ప్రాంతానికి చెందిన వ్యక్తి, ''రెండు కాఫీ! ఒకటి నాకు...ఇంకొకటి గోడకు''అని చెప్పాడు.

వీళ్ళిద్దరికీ సందిగ్ధత. వచ్చిన వ్యక్తి ఒంటరిగానే వచ్చాడు. రెండు కాఫీలను ఎందుకు ఆర్డర్ చేశాడు? ఒకటి గోడకు అని చెబుతున్నాడే? ఎక్కడైనా గోడ కాఫీ త్రాగుతుందా?!

వీళ్ళిద్దరూ మౌనంగా కూర్చుని జరుగుతోన్న తంతును చూస్తున్నారు. ఆ మనిషికి ఒక కప్పు కాఫీ మాత్రమే వచ్చింది. అయితే రెండు కాఫీలకు తగిన రసీదు వచ్చింది. ఆ నగదును చెల్లించి, అతను వెళ్ళిపోయాడు. మరుక్షణమే ఆ హోటల్ సర్వర్ ప్రక్కనున్న గోడపై 'ఒక కప్పు కాఫీ' అని వ్రాయబడిన ఒక స్టిక్కర్‌ను అంటించాడు.

కొన్ని నిముషాల తరువాత ఇంకొక ఇద్దరు వ్యక్తులు వచ్చారు. ''మూడు కప్పుల కాఫీ...అందులో ఒకటి గోడకు''అంటూ ఆర్డర్ చేశారు. వాళ్ళకు రెండు కప్పుల కాఫీలు, మూడు కప్పుల కాఫీలకు తగిన రసీదు అందించబడింది. ఆ రసీదుకు తగిన నగదును చెల్లించి వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. ఇప్పుడు గోడకు ఇంకొక స్టిక్కర్ అంటించబడింది. ఇప్పుడు వాళ్ళిద్దరూ ఆ గోడను బాగా గమనించారు. ఆ గోడకు ఎన్నో స్టిక్కర్లు అంటించబడివున్నాయి.

కాసేపటి తరువాత అదే తేనీటి కొట్టుకు ఇంకొకతను వచ్చి మేజాబల్లముందు కూర్చున్నాడు. చింపిరిజుట్టుతో, మురికి దుస్తులను ధరించిన అతను శోకంగా కనిపించాడు. అతను కుర్చీలో కూర్చోగానే స్టిక్కర్‌ను అంటించిన గోడవైపు చూశాడు. దానిపై ఎక్కువ స్టిక్కర్లు అంటించివుండటాన్ని చూసి సంతోషించాడు. సర్వర్‌తో, ''ఒకకాఫీ... గోడ నుంచి...''అంటూ ఆర్డర్ చేశాడు. మిగతా అందరికీ అందించినట్లుగానే, అదేవిధమైన గౌరవమర్యాదలతో కాఫీని అందించాడు సర్వర్. కాఫీ త్రాగిన తరువాత ఆ వ్యక్తికి రసీదు అందించబడలేదు; అతను డబ్బులను చెల్లించలేదు. లేచి వెళ్ళిపోయాడు. మరుక్షణమే సర్వర్ ఆ గోడనుంచి ఒక స్టిక్కర్‌ను విసిరేశాడు.

ఇప్పుడు మురళీధర్ గుప్తాకు ఒక విషయం అవగతమయ్యింది. ఆ నగర ప్రజల యొక్క దయాళుత్వానికి సాక్ష్యంగా ఆ గోడ నిలబడుతోంది. మన ఊరులోని తేనీటికొట్టుల ముందు చేతులు చాపి నిలబడుతుండే యాచకుల దయనీయస్థితి, ఆ ఊరులో ఏ ఒక్కరికీ లేదు. వసతిగలవారు తమకు చేతనైనంత దానం చేసి వెళుతుంటారు. కావలసినవారిలో ఏ ఒక్కరూ గడపముందు నిలబడి చేతులు చాపవలసిన అవసరంలేదు. గాంభీర్యంగా, ఆత్మగౌరవాన్నికోల్పోకుండా లోపలకు వచ్చి కూర్చుని భోజనం చేసి వెళుతున్నారు. తాను స్వీకరించిన కాఫీకి డబ్బులను ఎవరు ఇచ్చారనే విషయం వారికి తెలియదు. అందుకోసం కృతజ్ఞతలను తెలియజేసేందుకు సాష్టాంగ నమస్కారాలను పెట్టాల్సిన అవసరం లేదు. ఒక గోడ ఎంత అందంగా మానవీయతను పంచుతుందనే విషయం అవగతమయ్యింది కదా!

ఆకలితో అల్లాడిపోతుండే వయోవృద్ధులకు, రోగులకు తక్కువ ధరకు ఆహారాన్ని అందించే పలు భోజనశాలలు మన దేశంలో, అలాగే మన తెలుగు రాష్ట్రాలలో ఉన్నాయి. తమ దగ్గర అధికంగా ఉన్న ఆహారాన్ని బయటపెట్టి, ఎవరైనా తీసుకునివెళ్ళేవిధంగా సేవలు చేస్తుండమనేది పలు నగరాలలో మనం చూడవచ్చు. భోజనశాలల్లో, వేడుకలలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను సేకరించి, ఆ యా ఆహార పదార్థాలను అనాథాశ్రమాలకు అందిస్తూ, సేవలు చేస్తోన్న పలువురు యువతీయువకులు ఉన్నారు. ఇలాంటి సేవలు చేసేవారిలో మానవీయత అనేది అపరిమితంగా ఉన్నది.

అందించడములో, పంచుకోవడములో సంతోషాన్ని చూడటమే మానవనైజం. ఆఫ్రికా దేశపు గిరిజనుల జీవనశైలిని పరిశోధించేందుకు వెళ్ళిన మానవశాస్త్రవేత్త (ఆంత్రోపాలజిస్ట్), తను ఆశ్చర్యపడిన సంఘటనలను గురించి వివరించాడు. ఒక గిరిజన తెగకు చెందిన పిల్లలందరినీ ఆ గ్రామము మధ్యనున్న చెట్టు క్రిందకు తీసుకుని వచ్చాడు. అందరినీ నూరు మీటర్ల దూరంలో గీచిన ఒక గీతపై నిలబడమని చెప్పి, ఒక బుట్టనిండుగా చాక్లెట్లను పెట్టి, ''నేను ఈల వేయగానే పరుగెత్తుకుంటూ వెళ్ళి, ఎవరైతే ముందుగా ఆ బుట్టను తాకుతారో, వారికే ఈ చాక్లెట్లు అన్నీ'' అని చెప్పాడట.

ఈల వేయగానే అక్కడ చూసిన దృశ్యాన్ని, ఆయన నమ్మలేకపోయాడట. పిల్లలందరూ ఒకరి భుజాలపై ఒకరు చేతులను వేసుకుని, ఒకే వేగముతో పరుగులు పెడుతూ, అందరూ ఒకేసారి ఆ బుట్టను తాకి, ఆ చాక్లెట్లను అందరూ సరిసమంగా పంచుకోవడం జరిగింది. ''ఎందుకిలా చేశారు?'' అని ఆయన ఆశ్చర్యంతో ప్రశ్నించగా, ఆ పిల్లలు తమ భాషలో ''ఉపుండు'' అంటూ ఏకస్వరంతో చెప్పారట. 'ఇతరులు దుఃఖంతో ఉన్నప్పుడు నేను మాత్రం విడిగా ఎలా సంతోషించేందుకు కుదురుతుంది?' అనేదే ఆ పదానికి అర్థమట.

మానసిక వ్యాధి పీడితులైన పిల్లలకు పరుగుపందెం నిర్వహించబడింది. ప్రేక్షకులు ఆ పిల్లలను ఉత్సాహపరుస్తుండగా, ఆ యా పిల్లల వదనాలలో సంతోషానందాలతో కూడిన చిరునవ్వులు. మధ్యవర్తి జెండాను ఆడించగానే పిల్లలందరూ పరుగులు పెట్టడం ప్రారంభించారు. విజయరేఖ దూరంలో ఉంది. అందరూ దానిని చూస్తూ పరుగులు పెడుతుండగా, అకస్మాత్తుగా ఒక బాలుడు కాలు జారి కింద పడ్డాడు. ఆ బాలుడికి ఒళ్ళంతా గీచుకుపోయింది.

భయంతో, నొప్పితో, ఆ బాలుడు ఏడుస్తుండగా, అతనితోపాటు పరుగులు పెడుతోన్న పిల్లలందరూ పరుగులను నిలిపేసి, ఆ బాలుడిని చుట్టుముట్టారు. అతడిని ఎత్తుకుని, అతని కన్నీళ్ళను తుడుస్తూ, సాంత్వన వచనాలను పలుకుతూ, అందరూ కలసిపోయి ఆ బాలుడిని తమ భుజాలపై ఎక్కించుకుని పరుగులు పెట్టడాన్ని మరలా మొదలుపెట్టారు. విజయరేఖను ఆ బాలుర పాదాలన్నీ ఒకేసారి తాకాయి. అబ్బురపడిన ప్రేక్షకులు లేచి నిలబడి కరతాళ ధ్వనులను చేశారు. అప్పుడు ప్రేక్షకుల మనస్సులలో తలెత్తిన ప్రశ్న: 'ఈ పిల్లలు మానసిక రోగులా?'

ఇవ్వడమూ సంతోషం...
పంచుకోవడమూ సంతోషం...
సంతోషాన్ని కోల్పోకుండా చూసుకుందాం.



# అత్యుత్తమ విక్రయదారుడు!



ఉన్నతపాఠశాల విద్యను దాటుకుని చదువలేని పేదరికం. వేరే దారిలేక బూట్లకు పాలిష్ చేసే పనిని చేస్తూ పెరిగాడు ఆ బాలుడు. దినపత్రికలను ఇంటింటికి అందించడం, భవన నిర్మాణ పనులు, భోజనశాలల్లో పాత్రలను శుభ్రపరచడం అంటూ ఏవేవో పనులను చేస్తూ పెరిగాడు. సంభాషణ చాతుర్యం తనను గొప్ప విక్రయదారునిగా మార్చేస్తుందని కలలు కన్నాడు. సొంతూరులోనున్న ఒక కారు షోరూముకు వెళ్ళి ఉద్యోగం కోసం అభ్యర్థించాడు. పెద్దగా చదువుకోని ఇతనిపట్ల అక్కడున్న కార్యనిర్వాహకునికి నమ్మకం లేదు. బ్రతిమాలినందువలన తాత్కాలికంగా ఉద్యోగంలో చేర్చుకున్నాడు. అతను మొదటిరోజే ఒక కారును విక్రయించాడు. మిగతా ఉద్యోగులకు ఆశ్చర్యం. ఆ తదనంతరం ఒక నెలలో, అక్కడున్న విక్రేతలు అందరూ విక్రయించినవాటి కంటే అధికమైన కారులను అతను విక్రయించాడు. అందరూ అతనిపై ఈర్ష్యాద్వేషాలతో ఏవేవో నిందారోపణలను చేస్తూ అతడిని ఉద్యోగం నుంచి తొలగించేవిధంగా చేశారు.

తన అనుభవంతో చెవర్లే కారుల షోరూములో ఉద్యోగానికి చేరిన అతని పేరు : జో జిరార్డ్. ఆ తరువాత 15 సంవత్సరాలలో అతను విక్రయించిన కారుల సంఖ్య 13,001. మధ్యలో ఒక సంవత్సరంలో 1,425 కారులను విక్రయించాడు. సగటున ఒక రోజుకు నాలుగు కారులు. 'ప్రపంచంలో అత్యుత్తమ విక్రయదారుడు' అనే పేరును పొందాడు.

ఇదెలా సాధ్యమయ్యింది? తను కారును విక్రయించే ఒక్కొక్క వాడకందారుని చిరునామాను తీసుకుని, అప్పుడప్పుడు ఉత్తరాలను వ్రాస్తుంటాడు జిరార్డ్. వారిని కలుసుకున్నప్పుడు పొగడ్తలతో మాట్లాడుతుంటాడు. నూతన సంవత్సరం, వారి యొక్క పుట్టిన రోజులు, విశేష దినాలు అంటూ అన్నింటికీ శుభాకాంక్షలను తెలుపుతూ ఉత్తరాలు. వీటన్నింటినీ ఆయన వ్యాపార దృక్కోణంతోనే చేయలేదు. నిజమైన శ్రద్ధాభక్తులతో చేశాడు. ప్రజలను ఆయనను ప్రియమైన విక్రయదారునిగా గుర్తుంచుకున్నారు. కారును కొనాలనుకునే తమ బంధుమిత్రులకు జో జిరార్డ్ పేరును సూచించడం జరుగుతుండేది.

# సమస్యలను లోపల వెదకండి!




నిస్సాన్ కారు సంస్థ 1999 వ సంవత్సరంలో ఇంచుమించు మూతబడే స్థితికి చేరుకుంది. కొన్ని కోట్ల డాలర్ల అప్పుతో సంస్థ ఇబ్బందులకు లోనయ్యింది. పది సంవత్సరాలకు పైగా తన మార్కెట్‌ను పోటీసంస్థలకు కోల్పోతూ వచ్చింది. నూతన ఆవిష్కరణలు, విభిన్నమైన ప్రయత్నాలు లేకపోవడం వలన, ఆ సంస్థకు చెందిన కారులను కొనేందుకు ప్రజలు ముందుకు రాలేదు. చివరకు నిస్సాన్ సంస్థ తనను తాను కాపాడుకునేందుకు ఫ్రెంచ్ కారుల సంస్థయైన రెనాల్ట్‌తో కలిసింది. రెనాల్ట్ సంస్థను పతనస్థాయి నుంచి కాపాడిన నిర్వాహకుడైన కార్లోస్ ఘోస్న్‌ను పిలిపించి, తమ సంస్థను దివాలాస్థాయి నుంచి విజయపథంవైపుకు నడిపించమని నిస్సాన్ సంస్థ అభ్యర్థించింది.

సవాళ్ళను ఎదుర్కోవలసిన సమయంలో నిస్సాన్ సంస్థకు వచ్చాడు కార్లోస్. అప్పటికే వరుస అపజయాలను ఎదుర్కొంటూ, అక్కడ పని చేస్తున్న వాళ్ళందరూ నిరాశానిస్పృహలతో కృంగిపోయారు. అటువంటి సమయంలో బయటి నుంచి వస్తోన్న ఒక కార్యనిర్వాహకుడు, కఠినంగా వేగాతివేగంగా ప్రవ


## మార్చేయండి!

రుస్సి మోదీ, టాటా స్టీల్ సంస్థ అధ్యక్షునిగా ఉన్నారు. జెంషెడ్‌పూర్‌లోనున్న టాటా ఇనుము కర్మాగారంలోనున్న ఒక పెద్ద మైదానంలో అప్పుడప్పుడు సమావేశాలను ఏర్పాటు చేసి, కార్మికుల సమస్యలను అడగడం ఆయనకు అలవాటు.

ఒకసారి ఆయన ముందుకు ఒక వినోదభరితమైన సమస్య వచ్చింది. ‘‘అధికారులు ఉపయోగిస్తోన్న మరుగుదొడ్లు శుభ్రంగా ఉంటున్నాయి. అదే సమయంలో కార్మికులు ఉపయోగిస్తోన్న మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. అందువలన మాకు రోగాలు వస్తున్నాయి’’అంటూ ఒక కార్మికుడు ఫిర్యాదు చేశాడు. వెంటనే కర్మాగారపు కార్యనిర్వాహకుని పిలిపించిన రుస్సి మోదీ, ‘‘ఈ సమస్యను సరిచేయండి’’అంటూ ఆనతిచ్చాడు. అందుకు సదరు కార్యనిర్వాహకుడు ‘‘దీనిని సరిచేసేందుకు ఒక నెల సమయం పడుతుంది’’ అంటూ అలక్ష్యంగా జవాబిచ్చాడు.

సదరు కార్యనిర్వాహకునికి ఈ విషయం పట్ల శ్రద్ధ లేదనే విషయం రుస్సి మోదీకి అవగతమయ్యింది. ‘‘అన్ని రోజులు ఎందుకు? నేను ఒకేరోజులో సరిచేస్తాను’’అని చెప్పాడు. మరుసటిరోజు ఒకే ఒక కార్మికునితో మరుగుదొడ్లు ఉన్న ప్రాంతానికి చేరుకున్నాడు. ‘అధికారుల మరుగుదొడ్లు’అనే నామ ఫలకాన్ని తీసి కార్మికుల మరుగుదొడ్లు ముందు, అక్కడున్న ‘కార్మికుల మరుగుదొడ్లు’ అనే నామఫలకాన్ని తీసి అధికారుల మరుగుదొడ్లు ముందు తగిలించమని చెప్పాడు. అంతేకాదు, 15 రోజులకు ఒకసారి ఆవిధంగా మార్చుతుండాలని ఆనతిచ్చాడు. రెండువైపులానున్న మరుగుదొడ్లు శుభ్రంగా మారిపోయాయి.

సమస్యను ఓపిగ్గా విని, అందుకు తగిన పరిష్కారాలను వేగాతివేగంగా అమలుపరుస్తుండేవారే గొప్ప వ్యక్తులు. అందుకోసం వారు కొత్త కొత్త మార్గాలను కనిపెడుతుంటారు.



ర్తించినట్లయితే, ఎటువంటి మార్పులను తీసుకొచ్చేందుకు కుదరదు. అందువలన కార్లోస్ ఒక నిర్ణయాన్ని తీసుకున్నాడు.

సంస్థకు చెందిన ప్రధాన అధికారులను పిలిపించి, ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. ‘ఏవేవి సరిచేస్తే సంస్థ లాభంతో నడుస్తుందనే విషయాన్ని గురించి ఒక నివేదికను ఇవ్వండి’అని అడిగాడు. ఈవిధంగా ఒక్కొక్క బృందాన్ని అడిగాడు. క్రిందిస్థాయి ఉద్యోగులు నుంచి ఏ ఒక్కరినీ వదల్లేదు. అందరూ చెప్పిన విషయాలను మనస్సులో ముద్రించుకున్నాడు. ఒకరోజు సమావేశాన్ని ఏర్పాటు చేసి, క్రింది స్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు అందరినీ పిలిపించాడు. ‘‘సంస్థ చాలా దారుణమైన స్థితిలో ఉన్నది. నష్టాల నుంచి బయటపడి, మన సంస్థను కాపాడేందుకు కొన్ని నిర్ణయాలను అమలుపరుచబోతున్నాను. ఇది నా యొక్క నిర్ణయం కాదు. మీరు సూచించిన విషయాలను నేను అమలుపరుచబోతున్నాను. ఇది తప్ప మనకు వేరే మార్గం లేదు’’అని వివరించాడు.

చాలా కఠినమైన నిర్ణయాలు.

కొన్ని కర్మాగారాలు మూసివేయబడ్డాయి. పలువురు ఉద్యోగాల నుంచి తొలగించబడ్డారు. అందుకు ఉద్యోగులు ఎటువంటి నిరసన పోరాటాలను చేయలేదు. కారణం, అవన్నీ నిస్సాన్ ఉద్యోగులు సూచించిన విషయాలే. ఆ తరువాత రెండు సంవత్సరాలలో నిస్సాన్ మరియు రెనాల్ట్ సంస్థలు కలసిపోయి అభివృద్ధి చెందాయి. నష్టాల నుంచి బయటపడటమే కాదు; మంచి లాభాలను సాధించాయి.

ఒకవేళ కార్లోస్ ఈ నిర్ణయాలను తనే తీసుకుని, అమలుపరిచేందుకు ప్రయత్నించినట్లయితే, వాటి యొక్క ఫలితాలు దారుణంగా ఉండేవి. ‘మిమ్మల్ని, మీ సంస్థను కాపాడుకునేందుకు మీరే తగిన నిర్ణయాలను తీసుకోండి’అంటూ అందరికీ అధికారాన్ని కల్పించి, సాధించిన విభిన్నమైన నాయకుడు కార్లోస్.

ఈవిధమైన సమిష్టి నిర్ణయం, కృషి యొక్క అద్భుతమైన ఫలితాన్ని గ్రహించిన కార్లోస్, దానిని చక్కగా అమలుపరిచాడు. ●



## మనలను మార్చివేస్తుండే

# మంచి అలవాటు!

అన్నింటికంటే డబ్బులకే అధికమైన విలువ. అయితే ఆ డబ్బులతో కూడ కొనలేని విషయాలు కొన్ని ఉన్నాయి. ప్రేమాభిమానాలు, నమ్మకం, పరువుప్రతిష్ఠలు, మర్యాద, ధర్మం, గౌరవం, నడవడిక అంటూ ఒక చిన్న పట్టికే ఉంది. డబ్బులు ఉన్నందువల్లనే ఒకరు ధనవంతునిగా మారేందుకు కుదరదు; పేదరికంతో జీవిస్తుండే వాళ్ళందరూ నిరుపేదలు కాదు.

ఒక ధనవంతురాలు ప్రముఖ వస్త్రదుకాణానికి వెళ్ళింది. ఆ దుకాణం మేనేజర్ అణకువతో వచ్చి ఆమెను ఆహ్వానించగా, ''మా అబ్బాయికి పెళ్ళి. అందుకే అందరికీ తగిన దుస్తులను కొనాలి''అని చెప్పింది. ఆమెకు సాయపడేందుకు ఇద్దరు ఉద్యోగులను పంపించాడు ఆ మేనేజర్. సదరు ఉద్యోగులు ఆమె ఇష్టపడుతుండే వస్త్రాలను చూపిస్తూ, తమ విధులను నిర్వహించసాగారు. ఆమె తనకు నచ్చిన దుస్తుల కోసం అన్నిచోట్ల వెదకసాగింది.

కొన్నిగంటలపాటు అన్ని అంతస్తులలో వెదికి, బాగా పరిశీలించి, నాణ్యమైన, ఖరీదైన వస్త్రాలను తన కుటుంబసభ్యులకు, బంధువులకు ఎంపిక చేసింది ఆ ధనవంతురాలు. ఆ వస్త్రాలపై ఎంత ధర ఉన్నదనే విషయాన్ని కూడ ఆమె పట్టించుకోలేదు. అయితే ఆ యా దుస్తులు ఖరీదైనవే అనే విషయం ఆమెకు తెలుసు.

అన్ని వస్త్రాలను ఎంపిక చేసిన తరువాత, మేనేజర్‌ను పిలిపించిన ఆమె, ''మా ఇంటి పనిమనిషికి బట్టలను కొనాలి. ఇక్కడున్నవాటిలో అతి తక్కువ ధరతోనున్న ఒక చీరను ఇవ్వండి'' అని అడిగింది.

''మా దుకాణములో నాణ్యతలేని, ధర తక్కువ దుస్తులు ఉండవు అమ్మగారూ''అని చెప్పిన మేనేజర్, ఆమె అడిగినందువల్ల ఒక ఉద్యోగిని పంపించి, ఇంకొక దుకాణం నుంచి తక్కువ ధరకు ఒక చీరను కొనుక్కుని రమ్మని చెప్పాడు. ఆ ధనవంతురాలు ఆ చీరను విడిగా తీసుకుని పెట్టుకుని, డబ్బులను చెల్లించి వెళ్ళిపోయింది.

కాసేపటి తరువాత, రంగు వెలసిన చీరను కట్టుకున్న ఒక సాధారణ మహిళ సందిగ్ధతతో ఆ దుకాణంలోకి ప్రవేశించింది. దుకాణంలో పేర్చిపెట్టబడిన రకరకాలైన దుస్తులను బెదిరిపోయినట్లుగా చూసింది. తమ దుకాణానికి ఇటువంటి మహిళలు రావడమనేది జరుగదు కనుక, మేనేజర్‌కు విచిత్రంగా అనిపించింది. ఆ మహిళ దగ్గరకెళ్ళి విషయమేమిటని అడిగాడు.

''మా యజమానురాలి అబ్బాయికి పెళ్ళి జరుగబోతోంది. ఆ పిల్లాడికి ఎలాంటి దుస్తులు కొనాలనే విషయం నాకు అర్థం

కావడం లేదు. దానికి బదులుగా మా యజమానురాలికి ఒక చీరను కొని తీసుకెళ్ళి బహుమతిగా ఇచ్చేద్దామని అనుకుంటున్నాను. మీ దుకాణంలో కొంచెం ధర అధికంగా ఉండే చీరను చూపిస్తారా?''అని అడిగిన ఆ మహిళ, తన పాత పర్సులోనున్న డబ్బులను తీసింది.

మేనేజర్ ఇంకాసేపు మాట్లాడుతుండగా విషయం అర్థమయ్యింది. కాసేపటి ముందు ఈ దుకాణానికి వచ్చి పలు లక్షల రూపాయలను చెల్లించి, తన కుటుంబం కోసం దుస్తులను కొనుక్కుని వెళ్ళిన ధన వంతురాలి ఇంటి పనిమనిషి ఈ మహిళ అనే విషయం అవగత మయ్యింది. ఈ పనిమనిషి కోసం 300 రూపాయల చీరను ఆ ధన వంతురాలు కొనుగోలు చేయగా, ఈ పనిమనిషి తన యజమాను రాలి ఇంట్లో జరుగుతోన్న వివాహ మహోత్సవం కోసం 5 వేల రూపా యల ఖరీదైన చీరను కొని సంతోషంతో వెళ్ళింది.

వీళ్ళిద్దరిలో ఎవరు గొప్ప వ్యక్తి?

**వి**హారయాత్రకు వెళ్ళిన ఒక యువదంపతులు, ఒక నక్షత్ర వసతి గృహంలో బస చేశారు. వారి యొక్క ఆరు నెలల పసికందు ఆకలితో ఏడుస్తుండగా, ఆ వసతి గృహంలోనున్న రెస్టారెంట్‌కు ఫోన్ చేసి పాలు కావాలని అడిగారు.

''మేము పాలను విడిగా అమ్మడం లేదు. ఇక్కడ కాఫీ మాత్రమే దొరుకుతుంది. పిల్లలకు కావాలంటే కాఫీ పౌడర్ కలుపకుండా కేవలం పాలను మాత్రమే అందిస్తాం. అయితే కాఫీ కోసం చెల్లించాల్సిన 200 రూపాయలను మీరు చెల్లించాలి''అనే జవాబు లభించింది. ఫర్వాలేదు అనుకుంటూ పాలను కొని, పసికందు చేత త్రాగించారు.

బయటకు బయలుదేరి రోజంతా పలు ప్రదేశాలకు వెళుతూ ఆనందిస్తున్నప్పుడు, దారిలో ఒకచోట ఆ చిన్నారి ఆకలితో ఏడ్వ సాగింది. ఆ చుట్టుప్రక్కల భోజనశాలలే లేవు. తాము బస చేసిన వసతిగృహం నుంచే పాలను తీసుకుని వచ్చివుండొచ్చుననుకుంటూ వేదన చెందారు. ఒక కుగ్రామంలాగ ఉన్న ఆ ప్రాంతంలో ఒక



పెద్దాయన రహదారి ప్రక్కనే తేనీటి కొట్టును పెట్టుకున్నాడు. అక్కడ తప్పితే, వేరెక్కడా పాలు దొరకవని వారికి అనిపించింది.

'మన స్థాయికి మనం ఈవిధంగా రోడ్డు ప్రక్కనున్న కొట్టులో చిన్నారి కోసం పాలను కొని త్రాగించడమా?'అంటూ భావించాడు ఆ చిన్నారి తండ్రియైన యువకుడు. ''వేరే దారి లేదు... ఆ కొట్టు శుభ్రంగానే ఉంది...చూడండి! గ్రామస్థులు ఎటువంటి కల్తీలను కలుపరు''అని చెప్పింది ఆ చిన్నారి యొక్క తల్లి.

''మనం కారులో రావడాన్ని చూసిన ఆ ముసలోడు ఎక్కువ ధరను చెబుతాడేమో చూడు''అని గొణుక్కుంటూ కారులోనుంచి కిందికి దిగాడు ఆ చిన్నారి యొక్క తండ్రి.

''మా చిన్నారికి పాలు కావాలి''అంటూ వాళ్ళు అడగ్గానే, టీకొట్టు పెద్దాయన నవ్వాడు. ఏడుస్తోన్న చిన్నారి కోసం ఏదో జోలపాటను పాడి పాలసీసాను వేడినీళ్ళతో చక్కగా కడిగాడు. వేడిగానున్న పాలను చిన్నారి త్రాగేవిధంగా చల్లార్చి, చిన్నారి యొక్క సీసాలో పాలను పోసి ఇచ్చాడు. ''మీరు కాఫీ లేక టీ త్రాగుతారా?'' అని అడిగాడు. ఆ చిన్నారి తల్లిదండ్రులిద్దరూ ఒకేసారి వద్దని చెప్పారు.

''పాలు ధర ఎంత?''అని అతను పర్సును తీసుకొంటుండగా, చిరునవ్వులతో వారికి నమస్కరించిన ఆ పెద్దాయన, ''చిన్నారి ఆకలిని తీర్చేందుకు పాలను అందివ్వడం పుణ్యం కదండీ. అందు కోసం డబ్బులను తీసుకోవడం తప్పు''అంటూ జవాబిచ్చాడు. అంతటితో ఊరుకోలేదు. వారు ఎక్కడికి వెళ్ళాలనే విషయాన్ని అడిగి తెలుసుకుని ''వెళ్ళేదారిలో మధ్యాహ్నానికి పైన దుకాణాలు ఉండవు. పాలు దొరకడం కష్టం. మీ దగ్గర ఫ్లాస్క్ ఉంటే, ఇంకొంచెం పాలను తీసుకోండి. చిన్నారి మరలా ఏడ్వవచ్చు''అని చెప్పి, ఫ్లాస్క్‌లో పాలను పోసి అందించాడు.

కల్లాకపటము లేని ఆప్యాయతానురాగాలకు ఆనందభరితుడై పోయిన ఆ యువతండ్రి టీకొట్టు పెద్దాయనను కౌగిలించుకుని, కృతజ్ఞతలను తెలియజేస్తూ ''డబ్బులను గురించి నాలోనున్న అభి ప్రాయాన్ని మీరు మార్చివేశారు. ఎక్కువ డబ్బులున్నవాళ్ళందరూ ధనవంతులు కాదు! ఆ డబ్బులను ఏవిధంగా ఉపయోగిస్తున్నారనే విషయాన్ని అనుసరించే డబ్బు విలువ ఉంటుంటుంది. డబ్బులను మించి సంపాయించవలసినవి జీవితంలో ఎన్నెన్నో ఉన్నాయి''అని తన అభిప్రాయాన్ని చెప్పాడు.

ఎటువంటి ఎదురుచూపు లేకుండా ఇతరులకు చేస్తూ వుండే సాయాలు మహత్తరమైనవి. ఎంతో డబ్బులను అందించడం కంటే గొప్ప మానసిక తృప్తి ఇది అందిస్తుంటుంది. ఈ ప్రపంచం మంచి మనుషులతో నిండివున్నది. మనవల్ల ఆవిధముగా ఒక వ్యక్తిని కలుసుకునేందుకు కుదురుతుందా అని వెదకడం మాత్రమే మార్పును అందించదు; మనం కూడ అటువంటి వ్యక్తిలాగ మారాలనే భావనే మనలను ఉన్నతస్థాయికి చేరవేస్తుంటుంది. ●

## ఏది అందిస్తోంది గొప్పతనం?

వివేకానందునికి ఎదురుపడిన ఒక ఆంగ్లేయుడు, ''మమ్మల్ని చూడండి, కోటు - సూటు - టై అంటూ ధరించి ఉన్నతమైన ఆకృతితో ఉంటున్నాం. మరి, మీరు ఎందుకు అడ్డదిడ్డముగా కాషాయవస్త్రాలను ధరిస్తున్నారు?!''అంటూ ప్రశ్నించాడు.

అతని ప్రశ్నను వినిన వివేకానందులవారు చిరునవ్వులతో, ''మీ సంప్రదాయంలో ఒక దర్జీ మాత్రమే, ఒకరిని ఉన్నతమైన వ్యక్తిగా చూపిస్తున్నాడు. అయితే, భారతీయ సంప్రదాయంలో ఒకరి యొక్క ప్రవర్తన, అతడిని ఉన్నతమైన వ్యక్తిగా మార్చేస్తుంటుంది''అని బదులిచ్చాడు.



## ఈ జీతం చాలు!

మన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, తమ యువ ప్రాయంలో కాంగ్రెస్ పార్టీలో ఉద్యోగిగా విధులను నిర్వహించారు. కాంగ్రెస్ పోరాటం చేస్తోన్న సమయంలో, కాంగ్రెస్ పార్టీకోసం నిరంతరం శ్రమించినవారికి జీతాలు అందించబడ్డాయి. శాస్త్రిగారి నెలసరిజీతం 40 రూపాయలు మాత్రమే.

ఒకసారి ఆయనను వెదుక్కుంటూ ఆయన స్నేహితుడు వచ్చాడు. ''మిత్రమా! నాకు ఒక 50 రూపాయలు అప్పుగా ఇవ్వు. చాలా అవసరం'' అని అడిగాడు. అందుకుశాస్త్రిగారు, ''నాకు జీతం నెలకు 40 రూపాయలే. ఆ డబ్బులతో ఇంటిని నిర్వహించడమే కష్టం. ఈ పరిస్థితులలో నేను 50 రూపాయలను ఎలాగ అప్పుగా ఇవ్వగలను?''అంటూ బదులిచ్చారు శాస్త్రిగారు. అప్పు అడిగిన వ్యక్తి యొక్క కష్టాలను విన్న శాస్త్రిగారి భార్య, ''కాసేపు వేచియుండండి''అని చెప్పి, లోపలకు వెళ్ళి 50 రూపాయలను తీసుకొచ్చి, అతనికి అందించింది. అప్పు కోసం వచ్చిన వ్యక్తి సంతోషంతో వెళ్ళాడు.

అతను వెళ్ళగానే శాస్త్రిగారు, తన భార్యను ''నీకు ఎక్కడివి ఈ డబ్బులు?''అని అడిగారు. ''మీరు నెల నెల ఇస్తోన్న జీతం డబ్బులలో కొన్ని కొన్ని ఖర్చులను తగ్గించి పొదుపు చేస్తూ, నెలకు ఒక 10 రూపాయలు చొప్పున

## పరిపక్వమైన ఉత్పత్తి!

బ్రిటీష్ పరిపాలనకాలములో ఒక విద్యాలయములో జరిగిన అభినందన సభలో ఒక ఆంగ్లేయుడు తలబిరుసుతనంతో, ''దేవుడు ఆంగ్లేయులమైన మాపట్ల అధికమైన ప్రేమాభిమానాలను కలిగివున్నాడు. బాగా శ్రమించి, ఎంతో ఇష్టంగా మమ్మల్ని రూపొందించాడు. అందుకే మేము చక్కగా తెలుపు రంగులో ఉంటున్నాం!''అంటూ ప్రసంగించాడు.

ఆ అభినందన సభలో మన మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు మాట్లాడారు. సదరు ఆంగ్లేయుని గర్వాతిశయాన్ని విని, చిరునవ్వులతో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు...''మిత్రులారా! ఒకసారి దేవుడు రొట్టెను తయారుచేయాలని కోరుకున్నాడు. వెంటనే రొట్టెను తయారు చేసేందుకు సిద్ధమయ్యాడు. ఆయన తయారు చేసిన మొదటి రొట్టె సరిగ్గా వేగలేదు. అందువల్లనే ఆంగ్లేయులు తెల్లగా జన్మించారు. రెండవ రొట్టె చాలాసేపు వేగింది. తత్ఫలితంగా ఆఫ్రికన్ నల్లజాతీయులు జన్మించారు. ఈవిధముగా రెండుసార్లు చేసిన ప్రయత్నాల వలన తగిన అనుభవాన్ని పొందిన ఆ దేవుడు, మూడవ రొట్టెను పరిపక్వంగా తయారు చేశాడు. అది అరకొరగా వేగలేదు; మరీ నల్లగా మాడిపోయే విధంగా వేగలేదు. అందువల్లనే భారతీయులమైన మనం చక్కని రంగుతో జన్మించాము''అంటూ వివరించారు.

ఈ సమాధానాన్ని వినిన సదరు ఆంగ్లేయుడు సిగ్గుతో తల దించుకున్నాడు. ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో ఆ సభా ప్రాంగణం సంతోషానందాలతో నిండిపోయింది.



తీసిపెడుతుంటాను'' అని వివరించింది శాస్త్రిగారి భార్య. పొదుపు చేస్తూ కుటుంబాన్ని నిర్వహిస్తోన్న తన భార్యను మనసారా అభినందించారు శాస్త్రి గారు. మరుసటిరోజు కార్యాలయానికి చేరుకున్న శాస్త్రిగారు, కాంగ్రెస్ పార్టీ కోశాధికారితో, ''నా భార్య నెలకు ముప్పై రూపాయలతో కుటుంబాన్ని నిర్వహిస్తోంది. కాబట్టి వచ్చేనెల నుంచి నాకు 30 రూపాయల జీతం చాలు'' అని చెప్పారు.

అలాంటి నిరాడంబరమైన పద్ధతే ఆయనను ప్రధానమంత్రి పదవి వరకు పురోగమించే విధముగా చేసింది.

# నమ్మకం అనే ఇరుసు!

ప్రపంచాన్ని జయించాలని బయలుదేరిన అలెగ్జాండర్, ఒకసారి విపరీతమైన రోగ పీడితుడయ్యాడు. ఆయనతోపాటు వున్న గ్రీకు వైద్యులు, ఆయన ఆరోగ్యవంతముగా మారేందుకు తగిన చికిత్సను అందించలేకపోయారు.

ప్రస్తుతం ఆయన వున్నచోటు, ఆయన శత్రురాజైన పారశీక రాజ్యం పరిధిలో ఉన్నది. పారశీక రాజు ఆస్థాన వైద్యుడు వచ్చి రోగలక్షణాలను పరిశీలించి, మందు ఇచ్చినట్లయితే అలెగ్జాండర్ రోగం నుంచి బయటపడవచ్చని ఆయనతోపాటు వచ్చిన వారిలో కొందరు చెప్పారు. అయితే శత్రుదేశపు ఆస్థానవైద్యుడిని ఎలాగ పిలుచుకుని రావడమంటూ అలెగ్జాండర్ దళపతులు సందిగ్ధతతకు లోనయ్యారు. ఆ విషయాన్ని గురించి కలత చెందని అలెగ్జాండర్, సదరు ఆస్థాన వైద్యుడిని పిలుచుకుని రమ్మని ఆనతిచ్చాడు. అలెగ్జాండర్‌ను పరిశీలించిన సదరు వైద్యుడు, రోగాన్ని తగ్గించే మందును రెండురోజులలో తీసుకుని వస్తానని చెప్పి వెళ్ళాడు.

2 రోజులు గడిచిపోయాయి.... ఆ వైద్యుడు మందులో విషాన్ని కలిపి తీసుకుని వస్తున్నట్లుగా గూఢచారి నాయకుడు వార్తను పంపించాడు. ఆ వార్తను విన్నవారందరూ, ఆ వైద్యుడు ఇచ్చే మందును స్వీకరించవద్దని అలెగ్జాండర్‌కు చెప్పారు. ఆలోపు అక్కడకు చేరుకున్న వైద్యుడు మందును అందించాడు. మందును స్వీకరించిన అలెగ్జాండర్ తనకు అందిన వార్తను గురించి చెప్పాడు.

అలెగ్జాండర్‌కు తనపట్లనున్న నమ్మకానికి ఆశ్చర్యపడిన సదరు వైద్యుడు, ''రాజా, నేను ఆ మందులో ఏవిధమైన విషాన్ని కలుపలేదు''అని చెప్పాడు. అందుకు అలెగ్జాండర్ నవ్వుతూ, ''నమ్మకం అనే ఇరుసును ఆధారంగా పెట్టుకుని ఈ ప్రపంచం పరుగులు పెడుతోంది. పారశీక ఆస్థాన వైద్యుడు వృత్తికి సంబంధించిన క్రమశిక్షణతో ఉండటంవల్లనే ఆస్థానంలో వైద్యునిగా నియమించబడ్డాడని విశ్వసించాను. ఆ నమ్మకం వృధా కాలేదు''అంటూ వివరించాడు.

# భక్తితో అందించారు!



'అవ్వైయార్' పాత్రలో నటించి ప్రసిద్ధి చెందిన భక్తిగీతాల గాయనీమణి కె.బి.సుందరాంబాళ్ ఒకసారి కారులో ప్రయాణం చేస్తున్నప్పుడు, మార్గమధ్యంలో రైల్వేగేటు మూయడంతో, ఆ గేటు ముందు కారు ఆగింది. కారులోనుంచి క్రిందికి దిగిన సుందరాంబాళ్, ఆ దారి ప్రక్కనున్న వ్యాపారి దగ్గర తేగలను కొనుక్కుంది. ఆమె ప్రముఖ తమిళ గాయని కె.బి.సుందరాంబాళ్ అని గుర్తించిన సదరు వ్యాపారి, ఆమెకు నమస్కరించి, ''డబ్బులు వద్దమ్మా''అంటూ తిరస్కరించాడు. కె.బి.సుందరాంబాళ్ ఎంతగా బ్రతిమాలినప్పటికీ, తను డబ్బులను స్వీకరించలేదు.

రైలు గేటు తెరువబడింది. కె.బి.సుందరాంబాళ్ తన విభూతి సంచిని తెరిచి ఆ వ్యాపారికి విభూతిని అందించింది. భక్తితో ఆ విభూతిని స్వీకరించిన సదరు వ్యాపారి, ఆశ్చర్యంతో తలెత్తి చూడగా, ఆలోపు కారు బయలుదేరింది. ఆ విభూతిలో డబ్బులు కలగలిపి ఉండటమే ఆతని ఆశ్చర్యానికి కారణం.

# గొప్పతనం యొక్క గుర్తింపులు!




ఒకరు గొప్ప వ్యక్తి అనే విషయాన్ని అవగతం చేసే గుర్తింపులు ఏమిటి? ఈ క్రింద సూచించబడిన పద్ధతులలో కొన్నింటిని ఎవరిలోనైనా చూసినట్లయితే, వారు గొప్ప వ్యక్తులనే విషయాన్ని తెలుసుకోవచ్చు.

- ఎవరూ తమను గమనించని, పర్యవేక్షించని సమయాలలో కూడ ఒకరు సహజంగా, నిజాయితీగా ప్రవర్తిస్తే, అతను గొప్ప వ్యక్తి.
- తనకు ఆత్మీయులైన వ్యక్తులతో ఏవిధంగా ఆప్యాయతానురాగాలతో ప్రవర్తిస్తుంటారో, అదేవిధంగా ఏమాత్రం పరిచయంలేని వ్యక్తులతో కూడ ఆప్యాయతానురాగాలతో మాట్లాడుతున్నట్లయితే అతను ఉన్నతమైన వ్యక్తి.
- ఎటువంటి పెంపుడు జంతువులను పెంచకపోయినప్పటికీ, వీధులలో ఎదురుపడుతుండే కుక్కలు మరియు పిల్లులపై రాళ్ళతో దాడిచేయకుండా ఉన్నట్లయితే, సదరు వ్యక్తి ఒక ఉన్నతమైన వ్యక్తి.
- చెప్పిన విషయాన్నే మాటిమాటికీ చెబుతూ, తమ యొక్క విభిన్నమైన పనుల ద్వారా విసుగును కలిగిస్తుండే వయోవృద్ధులతో సహనముతో, గౌరవమర్యాదలతో ప్రవర్తిస్తుండేవారు గొప్ప వ్యక్తులు.
- కేకలు వేస్తూ గొడవగొడవలు చేస్తుండే, ఎటువంటి నిబంధనను పట్టించుకోకుండా ఆటలాడుతుండే, చిలిపిచేష్టలు చేస్తుండే పిల్లలతో ఆప్యాయతానురాగాలతో కలగలసిపోతుండేవారు, ఉన్నతమైన వ్యక్తులు.
- బహిరంగ ప్రదేశాలలో తమ యొక్క పనులు (చరవాణిలో పెద్దగా మాట్లాడుతుండటం, వీధులలో చెత్తలను విసిరేయడం) ఎదుటివారిని ఇబ్బందులు పెడతాయనే విషయాన్ని గ్రహించి, మర్యాదగా ప్రవర్తించినట్లయితే, అతను గొప్ప వ్యక్తి.
- పారిశుద్ధ్య కార్మికులు, భోజనశాలల్లో మేజాబల్లలను శుభ్రపరుస్తుండేవారు, సెక్యూరిటీ, వీధి ప్రక్కన తోపుడుబండ్లపై వస్తువులను పెట్టుకుని వ్యాపారం చేస్తుండేవారు అంటూ సామాన్యులతో ఒకతను మర్యాదపూర్వకంగా ప్రవర్తించినట్లయితే, అతను ఒక ఉన్నతమైన వ్యక్తి.
- తమకు ఎటువంటి ప్రతిఫలం లభించదని తెలిసినప్పటికీ, ఎదుటివారికోసం డబ్బులను, సమయాన్ని ఖర్చు చేసి, సాయాలను చేసేందుకు ఒకతను సిద్ధంగా ఉన్నట్లయితే, అతను ఒక గొప్ప వ్యక్తి.
- తమ ఆప్తమిత్రులలో లేక బంధువులలో ఎవైనా ఇబ్బందికరమైన పరిస్థితుల మధ్య ఇరుక్కుపోయినప్పుడు, వెంటనే పరుగులు పెట్టుకుంటూ వచ్చి సాయపడుతున్నట్లయితే, అతను ఉన్నతమైన వ్యక్తి.
- ఒకతను తప్పు చేసి, సమస్యలో ఇరుక్కుపోయినప్పుడు, ''నేను అప్పుడే చెప్పాను కదా? నా మాట విన్నావా?'' అంటూ ఎత్తిపొడుపు మాటలను మాట్లాడకుండా, ఆ సమస్య నుంచి అతడిని రక్షించేందుకు ఏమి చేయాలని ఆలోచిస్తుండే వ్యక్తే, ఒక గొప్ప వ్యక్తి.
- ఎంతటి దారుణమైన వ్యక్తులలోనైనా ఉంటుండే కొన్ని మంచి లక్షణాలను గుర్తించి, వాటిని గురించి ఒకతను కీర్తిస్తూ ఉన్నట్లయితే, అతను ఒక ఉన్నతమైన వ్యక్తి.
- ఎదుటివారి యొక్క కోరికలు, జీవనశైలి, ఆహారపు అలవాట్లు వంటివి ఎంత విభిన్నంగా ఉన్నప్పటికీ, 'నాకు ఇవన్నీ ఇష్టం కానప్పటికీ, ఇవి అతనికి ఇష్టమైనందువలన ఒప్పుకుంటున్నాను' అంటూ ఒకతను చెబుతున్నట్లయితే, అతనొక గొప్ప వ్యక్తి.
- ఏ ఒక్కరూ నా దగ్గర ఖచ్చితత్వాన్ని ఎదురుచూడనప్పటికీ, నేను చేస్తుండే ఏ ఒక్క పనినైనా నూరు శాతం సరిగ్గా చేస్తుంటాను అంటూ ఒకతను కార్యనిర్వహణ చేస్తున్నట్లయితే, అతను ఒక ఉన్నతమైన వ్యక్తి.
- ఎటువంటి పరిస్థితులలోనైనా, ఎవరు, ఏవిధంగా భావించినప్పటికీ, ఇతరులపై విరక్తి భావనను చూపించకుండా, ఏ ఒక్కరితో అమర్యాదగా ప్రవర్తించకుండా 'నా మనస్సుకు ఇది సరిగానే అనిపిస్తోంది. కాబట్టి దీనిని చేస్తున్నాను' అంటూ ఒకతను సరైన పనులనే చేస్తున్నట్లయితే, అతను గొప్ప వ్యక్తి.


RAMRAJ
SHIRTINGS & SUITINGS
COTTON • LINEN • TRADITIONAL
Not Just Fabric.
Quality You Can Feel.
Culture You Can Wear.
Fabrics from Ramraj Cotton are woven for those who carry their heritage with quiet strength in every thread, every fold, every step. Because legacy isn't just remembered. It's worn.
STORE LOCATION
Shop Online at
www.ramrajcotton.in
Available at Ramraj Showrooms and All Leading Textile Shops


RAMRAJ
mrithu
TOWELS
Pure Comfort.
Woven from nature's finest,
100% pure cotton and bamboo,
Mrithu Towels are crafted for
quick absorption, a gentle touch,
and effortless elegance
Made for everyday moments
that deserve a little more.
STORE LOCATION
Shop Online at
www.ramrajcotton.in
BAMBOO TOWELS
SIGNATURE TOWELS
TERRY TOWELS
STRIPED & CHECKERED TOWELS
SUPER SOFT & SUPER ABSORBENT
Available at Ramraj Showrooms and All Leading Textile Shops


Kokhila®
WOMEN'S INNERWEARS
BY
RAMRAJ
STORE LOCATION
Shop Online at www.ramrajcotton.in
Available at Ramraj Showrooms and All Leading Textile Shops




Available at Ramraj Showrooms and All Leading Textile Shops

మీ ఇంటికే రావలెనా?
రావాలనుకుంటున్నారా?

# తేటతెలుపు

## చందాదారులుగా మారిపోండి!



'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కెసంలాగ విరాజిల్లుతోంది.

**ఒక సంవత్సర చందా రూ.200**
**రెండు సంవత్సరాల చందా రూ.380**

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

**VENMAII**
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

**చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :**
**ఫోన్ :**
**0421–4304106, 98422 74137**

## ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay
Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code – ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

**బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii**
**A/C No: 1809135000000299**
**Karur Vysya Bank,Tirupur SR Nagar Branch**
**IFSC Code: KVBL0001809.**



## విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు

(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |



## సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు

(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
**ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.**

# మంచి మనిషిగా మారేందుకు తగిన పద్ధతులు!

ఒక గ్రామంలో ఒక చిన్న కొట్టు ఉన్నది. గ్రామస్థుల అవసరాలకు తగిన వస్తువులన్నీ దొరికే అంగడిగా ఉన్నది. ఆ దుకాణాదారుడు చాలా మంచి వ్యక్తి. గ్రామంలోని వారందరినీ తన ఆత్మీయులుగా భావిస్తూ, అందరితో ఆప్యాయతానురాగాలతో ప్రవర్తిస్తుంటాడు. ఎవరైనా అప్పుగా వస్తువులను అడిగినప్పటికీ, వారికి అందిస్తుంటాడు. డబ్బులు చేతికి అందినప్పుడు సదరు వ్యక్తులు తమ అప్పులను చెల్లిస్తుంటారు.

అతను మధ్యాహ్నం భోంచేయడానికి ఇంటికి వెళ్తుంటాడు. ఆ గ్రామంలోనున్న ఒకే ఒక దుకాణం అయినందువలన, ఏ సమయంలోనైనా ఎవరో ఒకరు వస్తుంటారు. కాబట్టి మధ్యాహ్నం అంగడిని మూసివేయడమనేది జరుగదు. ఆ సమయంలో ఎవరైనా అంగడికి వస్తే, వారితో ''ఈ అంగడిని కాసేపు చూసుకోండి''అని చెప్పి, ఇంటికెళ్ళి భోజనం చేసి తిరిగివస్తుంటాడు. ఏ వస్తువు, ఎంత ధర అనే విషయం అందరికీ తెలిసిన విషయమే కాబట్టి, ఆ సమయంలో దుకాణంలోనున్న వ్యక్తులు తాత్కాలిక దుకాణాదారులుగా మారిపోతారు.

ఒకరోజు మధ్యాహ్నం ఒక దొంగ ఆ అంగడిలో దొంగిలించాలనే ఉద్దేశ్యంతో అక్కడకు వచ్చాడు. అది ఆకలి సమయం. దుకాణాదారుడు ఆ దొంగతో, ''నాకు కొంచెం సాయం చేయండి. కాసేపు ఈ దుకాణాన్ని చూసుకోండి. నేను ఇంటికెళ్ళి భోంచేసి వస్తాను''అని చెప్పి, అంగడిని అతనికి అప్పగించి వెళ్ళాడు. ఆ దొంగకు ఆశ్చర్యం!

అనంతరం ఆ అంగడికి వచ్చిన వాడకందారుల దగ్గర డబ్బులను తీసుకుని, వారికి అవసరమైన వస్తువులను అందించాడు ఆ దొంగ. అంగడిలో గల్లాపెట్టె తెరిచేవుంది. అందులో చాలా డబ్బులున్నాయి. ఆలోపు ఆ దొంగ యొక్క స్నేహితుడు అక్కడకు వచ్చాడు. అతను కూడ దొంగే. ఈ విషయం గురించి తెలుసుకున్న అతను, ''మిత్రమా! దొంగిలించేందుకు ఇంతకంటే మంచి అవకాశం మనకు దొరకదు. ఇప్పుడు ఎవ్వరూ అంగడికి రావడం లేదు. ఈ డబ్బులను, వీలైనన్ని వస్తువులను తీసుకుని పారిపోదాం'' అంటూ గొడవ చేయసాగాడు. కానీ, ఆ దొంగ తన స్నేహితుడి సలహాను తిరస్కరించాడు. ''నన్ను నమ్మి, అంగడిని అప్పగించిన అతనికి ద్రోహం చేయలేను''అంటూ దృఢచిత్తంతో చెప్పాడు.

కాసేపట్లో ఆ దుకాణాదారుడు వచ్చి, ఆ దొంగకు కృతజ్ఞతలు చెప్పి, అంగడిలోకి వచ్చి కూర్చున్నాడు. ఆ దొంగ, దుకాణాదారునితో ''అయ్యా, అన్ని వస్తువులు సరిగ్గా ఉన్నాయా? లేవా? అని చూసుకోండి''అని చెప్పాడు. ఆ దుకాణాదారుడు అతని మాటలను తిరస్కరించి ''అలాగ చెప్పకండి. మీపట్ల నాకున్న నమ్మకం వలననే అంగడిని మీకు అప్పగించాను. డబ్బులను లేక వస్తువులను సరిచూడాల్సిన పని లేదు. అది మీ మనస్సును గాయపరుస్తుంది. నేను ఆవిధంగా చేయను'' అని చెప్పాడు.

ఆ దొంగ కన్నీటిపర్యంతమైపోతూ ఆ దుకాణాదారుని చేతులను



పట్టుకుని, ''అయ్యా, నన్ను క్షమించండి. నేనొక దొంగను. నేనూ, నా స్నేహితుడు మీ అంగడిలో దొంగిలించేందుకు వచ్చాము. అయితే, మీరు నాపట్ల చూపించిన నమ్మకం, నాలోనున్న దొంగబుద్ధిని మటుమాయం చేసింది. ఇకమీదట ఎట్టిపరిస్థితులలో దొంగ తనం చేయను. నిజాయితీగా ఉంటాను''అంటూ దృఢచిత్తంతో చెప్పాడు.

ఒక గొప్పవ్యక్తిని కలుసుకున్నందువలన ఒక దొంగ సద్భావనతో మారిపోయినప్పుడు, ఇక సాధారణ వ్యక్తులు మరింత పవిత్రులుగా మారిపోతుంటారు. ఒకరిలో ఉంటుండే మంచి లక్షణాలను అనుసరించే, అతని యొక్క పద్ధతి మారుతుంటుంది. గొప్ప వ్యక్తులతో కలగలసిపోతున్నప్పుడు, మనస్సు పరిశుద్ధంగా, పనులు ఋజువర్తనతో ఉంటుంటాయి. జీవితాంతం మంచి వ్యక్తులతో కలగలసిపోవడమనేది ముఖ్యాతిముఖ్యం.

### మిమ్మల్ని గొప్పవ్యక్తులుగా మార్చివేయగల మరికొన్ని పద్ధతులు :

- ఎదుటివారిని అభినందించడం మంచి పద్ధతి అయినట్లయితే, మిమ్మల్ని మీరే అభినందించుకోవడం మరీ గొప్ప అలవాటు. ఒక క్లిష్టమైన పనిని చక్కగా చేసిన ముగించినప్పుడు, ఒక వ్యక్తికి సాయపడినప్పుడు, నూతన వస్త్రాలను ధరించి నప్పుడు...ఈవిధంగా దేనిని చేసినప్పటికీ, మిమ్మల్ని మీరు అభినందించుకోండి. ఆ పొగడ్తలే మీరు మరిన్ని మంచి పనులను చేసేవిధంగా ప్రోత్సహిస్తుంటాయి.
- మీరు ఎదుర్కొంటుండే సమస్యలు, క్లిష్టమైన పరిస్థితులకు ఇతరులే కారణమంటూ వారిపై నిందారోపణ చేయరాదు. ఇతరులపై నిందారోపణ చేస్తూ తప్పుకోవడం సులభం. కానీ, ఆవిధంగా ఉండొద్దు. మీ పనులకు మీరే బాధ్యత వహించాలి. అప్పుడే అలాంటి సమస్య ఎదురుపడకుండా మీరు అడ్డుకోవచ్చు.
- మీ చుట్టూవున్నవారు చెప్పే మాటలను వినండి. మీ మంచికోసం వారు చెప్పే విషయాలు, మీ పనులకు సంబంధించి వారు చెప్పే నిజాయితీతో కూడిన విమర్శ లన్నీ మిమ్మల్ని ఒక మంచివ్యక్తిగా రూపుదిద్దుతుంటాయి. మీ పురోగతికోసం వారు చెబుతుండే సలహాలను ఖచ్చితంగా పాటించండి. అదేవిధంగా వారికి తగిన సమ యములో సలహాలను చెప్పండి.
- ఏ విషయాన్నైనా ఆశావహదృక్పథంతో చూడగలిగే మనస్తత్త్వాన్ని అభివృద్ధి పరుచు కోండి. ఏదో ఒకదానిని కోల్పోతున్నప్పుడు 'అయ్యో, ఇలా జరిగిందేమిటి?' అంటూ గొణక్కుంటూ ఉంటుండేవారు, అభివృద్ధి చెందడం లేదు. 'ఇంతకంటే అత్యుత్తమమైనదానిని మనకు అందించేందుకే కాలం దీనిని మననుంచి లాగేసు కుంది' అని ఆలోచించడం ఆశావహమైన ఆలోచన.
- రోజూ మీ యొక్క శారీరక ఆరోగ్యం కోసం, సమయాన్ని కేటాయించి ఏదో ఒకటి చేయండి. ఉదయాన్నే నడకవ్యాయామాన్ని చేయడం, వీనులవిందైన పాటలను వినడం, మీ రంగానికి సంబంధించిన పుస్తకాలను చదవడం, ఏదైనా కొత్తకోర్సులో చేరడం అంటూ అన్నింటినీ పాటించండి. ఆరోగ్యవంతమైన ఆహారాన్ని స్వీకరిం చండి. ఉత్సాహవంతమైన స్నేహితులతో మాట్లాడుతూ మనస్సును సంతోషానం దాలతో నింపివేయండి.
- ఎవరితో మాట్లాడుతున్నప్పటికీ, వారివైపు నేరుగా చూస్తూ ఉత్సాహవంతంగా సంభా షించండి. కొత్తగా పరిచయమైన వ్యక్తులతో కూడ ఆసక్తికరంగా మాట్లాడుతుం డటం మంచి పద్ధతి. మీ మాటల వలన ఎవరో ఒకరికి సంతోషానందాలను, ఉత్సా హాన్ని అందించినట్లయితే, దానికంటే ఉత్తమమైన విషయం వేరొకటి లేదు. ●


# తేటతెలుపు

భావనలు

THEATA TELUPU

తెలుగు మాసపత్రిక

సంపుటి - 8 సంచిక - 7

అక్టోబర్, 2025

విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు

**కె.ఆర్. నాగరాజన్**

సంపాదకుడు

**టి.జె. జ్ఞానవేల్**

కార్యనిర్వాహక సంపాదకుడు

**ఐ. అరుణ్**


పుస్తక అలంకరణ - సమాచార సేకరణ
తరు మీడియా (ప్రై) లిమిటెడ్.,
A2, క్రింది అంతస్తు, నెం:110,
ట్రినిటీ కాంప్లెక్స్, నాలుగవ అవెన్యూ,
అశోక్ నగర్, చెన్నై - 600 083.
చరవాణి : 99529 20801
email : contacttharu@gmail.com



ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.



Published by
**K.R. NAGARAJAN**
Published from
10, Sengunthapuram, Mangalam Road
TIRUPUR-641604, TAMILNADU
Phone No : 0421- 4304106
Cell No : 98422 74137



# మరలా లభిస్తుంది!

ప్రధాన రహదారి ప్రక్కనే చెడిపోయి నిలబడివుంది ఒక ఖరీదైన కారు. సమస్య ఏమిటనే విషయం తెలియలేదు. దానిని సరిచేయడం తెలియక వేదనతో నిలబడివున్నది ఒక నడివయస్సు మహిళ. ఒంటరిగా ప్రక్కనున్న నగరానికి కారును నడుపుకుంటూ వెళ్తోన్న ఆమెకు, ఇలాంటి సమస్య ఎదురవుతుందని అనిపించలేదు. రాత్రి దగ్గర పడుతుండటంతో, భయంగా అనిపించసాగింది.

కాబట్టి ఆ ప్రధాన రహదారిపై వెళ్తుండేవారిని సాయం చేయమని అడగసాగింది. ఏ ఒక్కరూ కాసేపు ఆగి, విషయమేమిటని అడిగేందుకు సిద్ధంగా లేరు. అప్పుడు ఆ మార్గంలో పాత ద్విచక్రవాహనంపై వెళ్తోన్న ఒకతను నిలబడి, ''సమస్య ఏమిటమ్మా?''అని అడిగాడు. మొరటుతనంతో కూడిన మనిషిగా అనిపించిన అతడిని చూడగానే ఆ మహిళకు భయంగా అనిపించింది.

''ఏమీ లేదు, మీరు వెళ్ళండి''అని అన్నది.

అయితే అతను అణకువతో, ''నేను మీకు సాయం చేస్తానమ్మా. దగ్గర్లో ఎక్కడా మెకానిక్ కొట్టులు లేవు. మీరు దుమ్ముధూళిలో నిలబడివున్నారు. కారులో కూర్చోండి''అని చెప్పి, కారు ముందు భాగాన్ని తెరిచాడు. కారు డిక్కీని తెరిచి, తగిన ఉపకరణాలను తీసుకుని, బాగు చేసేందుకు ప్రయత్నించాడు. కారు కింద పడుకుని సరిచేసిన తదనంతరమే సమస్య పరిష్కారమయ్యింది.

''ఇప్పుడు కారును స్టార్ట్ చేయండి. కారు కదులుతుంది''అని చెప్పాడతను. అదేవిధంగా కారు స్టార్ట్ అయ్యింది. ఆ వ్యక్తి శరీరమంతా మురికి అంటుకుంది. కారులోనుంచి దిగిన ఆ నడివయస్సు మహిళ, ''మీకు ఎంత డబ్బులు ఇవ్వాలి?''అని అడిగింది. అందుకు ఆ వ్యక్తి నవ్వుతూ, ''నేను మెకానిక్‌ను కాదమ్మా. ఇది నా వృత్తి కాదు. నాకు ఏదో కొంత తెలిసినందున సాయం చేశాను. నాకు డబ్బులు వద్దు. మీరు భద్రంగా ఇంటికి వెళ్ళండి''అని చెప్పాడు. అందుకు ఆ మహిళ, ''అయ్యా, మీరు ఈ రహదారిలో తగిన సాయం చేయకపోయినట్లయితే, నా పరిస్థితి ఎంతో కష్టంగా ఉండేది. దయచేసి మీరు డబ్బులను తీసుకోండి''అంటూ డబ్బులను ఇవ్వడానికి సిద్ధపడింది.

''లేదమ్మా, సాయం చేసి దానికి డబ్బులను తీసుకోవడం తప్పు. మీరు ఒక పని చేయండి. నా పేరు సత్యనారాయణ. సాయం అవసరమవుతుండేవారిని ఎవరినైనా చూసినట్లయితే, అప్పుడు నాకు ఇవ్వాలనుకున్న మొత్తాన్ని వాళ్ళకు అందించి, అప్పుడు నా పేరును తలుచుకోండి, అది చాలు''అని చెప్పి వెళ్ళిపోయాడు.

ఆ మహిళ అతనివైపు ఆశ్చర్యంతో చూస్తూ కారు స్టార్ట్ చేసింది. ఆకలిగా ఉన్నందువలన కొన్ని కిలోమీటర్ల దూరానికి వెళ్ళగానే, ఒక చిన్న భోజనశాల ముందు కారును నిలిపి, వేడిగా వడలను తిని, కాఫీ త్రాగింది. ఒక సాధారణమైన ఇంటికి ప్రక్కనేనున్న ఒక చిన్న భోజనశాల. దానిని ఒక గర్భిణీ స్త్రీ ఒంటరిగా నిర్వహిస్తోన్న విషయం ఆమెకు అవగతమయ్యింది. నిండు గర్భిణిగా ఉన్నప్పటికీ, అలసట లేకుండా చిరునవ్వులతో ఆహ్వానించి, భోజనాన్ని వడ్డిస్తోంది. ఆమె వడ్డిస్తోన్న ఆహారం శుభ్రంగా, రుచిగా ఉంది. ఆ గర్భిణి స్త్రీ ఆకృతిలో, దుస్తులలో ఆమె యొక్క పేదరికం స్పష్టంగా కనిపిస్తోంది. ఆ భోజనశాలకు రెగ్యులర్‌గా వస్తుండే ఒక వ్యక్తితో ఆమె మాట్లాడిన విషయాల ప్రకారం, వచ్చేనెల ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరేందుకు కూడ ఆ గర్భిణి దగ్గర డబ్బులు లేవనే విషయం ఆమెకు అర్థమయ్యింది.

కారులో వచ్చిన ఆ మహిళ, తనకు సాయం చేసిన సత్యనారాయణను తలుచుకుంది. తన పర్సులోనుంచి 25 వేల రూపాయలను తీసింది. తను ఇవ్వబోతోన్న డబ్బులను ఈమె తీసుకుంటుందా? లేదా? అనే సందేహం. వడ పెట్టిన పళ్ళేనికి, కాఫీ గ్లాసుకు మధ్య



ఆ డబ్బులను పెట్టి, ‘‘డబ్బులను ఇక్కడ పెట్టానమ్మా’’అని చెప్పి, కారును స్టార్ట్ చేసి వేగంగా వెళ్ళిపోయింది. గర్భిణి నిదానంగా వచ్చి, గ్లాసును తీసి, ఆశ్చర్యంలో మునిగిపోయింది. కాసేపట్లో తన పాత ద్విచక్రవాహనంపై ఇంటికి చేరుకున్న తన భర్తకు ఈ విషయాన్ని గురించి చెప్పింది. ‘‘ఎటువంటి కారు? ఆ కారులో వచ్చిన ఆవిడ ఎలాగ ఉంది?’’అని అడిగిన భర్త, తన భార్య చెప్పిన వివరాలను విని, తను కూడ ఆశ్చర్యంలో మునిగిపోయాడు. అవును, ఆ నడి వయస్సు మహిళకు సాయం చేసిన సత్యనారాయణే సదరు గర్భిణి స్త్రీ యొక్క భర్త.

సరైన సమయంలో ఎవరికో చేసిన సాయం, మనకు సాయం అవసరమైనప్పుడు వేరేవిధంగా ఏదో ఒక రూపములో అందుతుంటుంది. ఈ కరుణార్ద్ర గొలుసును తెగగొట్టకుండా పరామర్శిస్తుండే వారే గొప్ప వ్యక్తులు.

ఇది ఒక యదార్థ సంఘటన. ఇదేవిధంగా ఇంకొక సంఘటన. కార్యాలయానికి సమయం దగ్గర పడుతుండటంతో ఒకతను ద్విచక్రవాహనంపై వేగంగా వెళ్ళసాగాడు. ట్రాఫిక్ సిగ్నల్స్‌లో ఎరుపుదీపం వెలుగగానే వాహనాన్ని నిలపాలి. అయినప్పటికీ, సమయం తగ్గిపోతుండటం వలన దానిని దాటుకుని వెళ్ళాలనుకున్నాడు. అయితే, ముందు వెళ్ళిన కారు ఎరుపు సిగ్నల్‌ను చూడగానే నిలిపివేయబడింది. ఇతని వేగం వలన ద్విచక్రవాహనం ఆ కారును మోదింది. ఫలితంగా ద్విచక్రవాహనం ఇండికేటర్ దీపం పగిలిపోయింది. తప్పు చేసినది తనే అయినప్పటికీ, ఆ కారును నడుపుకుంటూ వచ్చిన పెద్దాయనను నోటికొచ్చినట్లుగా తిట్టాడు. ప్రక్కనున్న వ్యక్తులు సమాధానపరిచారు. ఆలోపు ఒక వ్యక్తి వచ్చి లిఫ్ట్ అడిగాడు. ‘‘ముక్కూ ముఖం తెలియనివారిని నా బండిపై కూర్చోబెట్టను’’అంటూ కోపంగా చెప్పాడు. ఒకతను యాచించగా, ‘‘కాళ్ళూ, చేతులూ బాగానే ఉన్నాయిగా? ఏదైనా పని చేసుకుని సంపాయించుకో, పో’’అంటూ అరచినంత పని చేశాడు.

అదే కోపావేశాలతో కార్యాలయానికి వెళ్ళి, రోజంతా ఆందోళనా భరితంగా విధులను నిర్వహించాడు. సాయంత్రం ఇంటికి బయలుదేరుతున్నప్పుడు, ఏవేవో ఆలోచనలలో మునిగిపోయి సిగ్నల్‌ను గమనించకుండా ద్విచక్రవాహనాన్ని నడుపుతుండగా, అడ్డంగా వచ్చిన నీటిలారీ అతడిని రాసుకుంటూ వెళ్ళింది. ద్విచక్రవాహనం అదుపు తప్పడంతో ఒక స్తంభానికి గుద్దుకుని కిందపడిపోయింది. అతనూ కిందపడిపోయాడు.

పలువురు చూస్తూవుండగా, ఒకతను పరుగెత్తుకుంటూ వచ్చి, అతని ముఖంపై నీళ్ళను చల్లి, అతని తలను తన ఒడిలో పెట్టుకుని మంచినీళ్ళను త్రాగించాడు. అతను వేరెవరో కాదు, పొద్దున్నే భిక్షం అడిగిన సదరు బిచ్చగాడు. ఆ గుంపులోనుంచి ఇంకొకతను ముందుకొచ్చి, అతడిని ఎత్తుకుని ఆటోలో కూర్చోబెట్టి, ఆసుపత్రికి తీసుకెళ్ళాడు. అతను వేరెవరో కాదు, పొద్దున్నే అతడిని లిఫ్ట్ అడిగిన వ్యక్తి. ఆసుపత్రికి చేరుకోగానే ఒక వైద్యుడు అతనికి ఉచితంగా చికిత్సను అందించాడు. ఆ వైద్యుడు వేరెవరో కాదు, తను ద్విచక్రవాహనంతో కారును ఢీకొట్టి, ఒక పెద్దాయనను తిట్టాడే...ఆ పెద్దాయన!

మనం సాయం చేయకపోయినప్పటికీ, మనకు సాయం లభిస్తుంది. అయితే, జీవితంలో అందరితో గౌరవమర్యాదలతో ప్రవర్తించాలి. పరిచయంలేనివారికి సైతం తగిన సాయాన్ని చేయాలి. ఎవరినీ కించపరుచకూడదనే పాఠాలను ఆరోజు ద్విచక్రవాహనాన్ని నడిపిన వ్యక్తి అవగతం చేసుకున్నాడు. •





# అత్యున్నతంగా న్యాయాన్ని అందించినవారు!

● ఎరుపు సిగ్నల్‌ను పట్టించుకోకుండా కారును నడిపినందుకు ఒకతనికి 85 డాలర్లు అపరాధం విధించబడింది. న్యాయస్థానానికి చేరుకున్న అతను ''అపరాధం చెల్లించేందుకు కుదరదు''అంటూ న్యాయాధిపతితో చెప్పాడు. ఆ న్యాయాధిపతి కారణాన్ని అడగ్గా, ''నా దగ్గర డబ్బులు లేవు. వాహనానికి పెట్రోల్‌ను పోయించలేక ప్రస్తుతం నడుచుకుంటూ న్యాయస్థానానికి వచ్చాను. నాకు ఉద్యోగం లేదు. ఆరోజు ఉద్యోగము కోసమైన ముఖాముఖికి వేగాతివేగంగా వెళ్తుండగా, ఆందోళనతో ఎరుపు సిగ్నల్‌ను చూడకుండా దాటుకుంటూ వెళ్ళాను''అని చెప్పాడు. సదరు న్యాయాధిపతి అతడిని మన్నించి, అపరాధాన్ని రద్దు చేశాడు. ''మీ జీవితం త్వరగా అభివృద్ధి చెందాలని ప్రార్థన చేస్తున్నాను''అని చెప్పాడు. అతను కూడ న్యాయాధిపతికి కృతజ్ఞతలను తెలియజేసి వెళ్ళాడు.

ఆ న్యాయాధిపతి గురించి 'ఆయన ఖచ్చితంగా ఉండటం లేదు. ఒక స్థాయిని మించి ప్రవర్తిస్తున్నాడు'అంటూ విమర్శలు ఉన్నాయి. అయితే ఆయన మాత్రం 'ఈ తప్పు చేసిన వ్యక్తిని మన్నిస్తున్నాను. అతని దగ్గర డబ్బులు లేవా? అతనికి ఉద్యోగం లేదా? అతను ఆరోజు ముఖాముఖికి హాజరయ్యేందుకే వేగాతివేగంగా వెళుతున్నాడా? ఈ విషయాలను గురించి నాకేమీ తెలియదు. కానీ, అతను చెప్పే విషయాలన్నింటినీ నిజమని నమ్ముతున్నాను. ఆ నమ్మకమే నేను అతనికి అందించే అత్యుత్తమ ఓదార్పు. మనుషులు దానిని అందుకునేందుకు తగినవారు''అని చెప్పారు.

● ఇతర దేశం నుంచి చదువుకునేందుకు వచ్చిన ఒక విద్యార్థిని. అమెరికాలో కారు ఉంటేనే బయటకు ఎక్కడికైనా వెళ్ళేందుకు కుదురుతుంది. కాబట్టి ఆ విద్యార్థిని కారును కొనుక్కుంది. ఆ కారును పగటి సమయంలో 'నో పార్కింగ్' ప్రదేశంలో నిలిపినందువలన ఆమెకు అపరాధం విధించబడింది. ''రాత్రి పూట మాత్రమే కారును పార్క్ చేసేందుకు డబ్బు చెల్లించి అనుమతిని పొందాను. పగటిపూట పార్కింగ్ అనుమతిని పొందేందుకు తగినన్ని డబ్బులు నా దగ్గర లేవు. నేను పార్ట్‌టైం ఉద్యోగాన్ని చేస్తూ చదువుకుంటున్నాను. నేను పని చేసేచోట, ఆ ప్రక్కనే పార్కింగ్ సౌకర్యం ఉంది. కానీ, దాని ప్రక్కనే మద్యపాన దుకాణం ఉంది. అక్కడికి వచ్చిన త్రాగుబోతులు నా కారు అద్దాన్ని పగులగొట్టారు. అందుకే వేరేదారిలేక ఈవిధంగా నోపార్కింగ్ ప్రదేశంలో నా కారును నిలిపాను''అని వివరించింది ఆ విద్యార్థిని. ''కారు అద్దాన్నే మార్చేందుకే నీకు ఎక్కువ ఖర్చు అవుతుందే?''అనే కలతతో, ఆమెకు విధించిన అపరాధ రుసుమును రద్దు చేశాడు ఆ న్యాయాధిపతి.

● పాఠశాల ప్రాంగణంలో అనుమతించిన వేగానికంటే అత్యంత వేగముగా మూడుసార్లు కారును నడిపినందుకు ఒక







మహిళకు అపరాధం విధించబడింది. న్యాయస్థానానికి వచ్చిన ఆమె, ''నేను ఎన్నోరోజులపాటు ఈవిధంగా వేగంగానే వెళ్తున్నాను. అయితే పోలీసులు మూడుసార్లే ఈ విషయాన్ని గురించి అపరాధాన్ని విధించారు''అని చెప్పింది. బిత్తరపోయిన న్యాయాధిపతి కారణమేమిటని అడిగాడు. అందుకు ఆ మహిళ, ''నాకు ముగ్గురు పిల్లలు. భర్త నాతో పాటు లేడు. ఒంటరిదానిగా పిల్లలను పెంచుతున్నాను. పెద్దబ్బాయి పార్ట్ టైం ఉద్యోగాన్ని చేస్తూ చదువుకుంటున్నాడు. నేను ఒక ఆసుపత్రిలో రాత్రిపూట పనులను చేస్తున్నాను. పనిని ముగించి పొద్దున్నే ఇంటికి చేరుకున్న వెంటనే, నా ఇద్దరు కూతుళ్ళను పాఠశాలకు తీసుకెళ్ళి వదలిరావలసి ఉంది. కొన్నిరోజుల్లో పని భారం అధికంగా ఉండటం వలన ఇంటికి ఆలస్యంగా చేరుకుంటున్నాను. అప్పుడు వాళ్ళను పాఠశాలకు తీసుకెళ్ళేందుకు ఎవ్వరూ లేకపోవడముతో ఈ విధంగా వేగంగా వెళ్ళాల్సిన పరిస్థితి''అని వివరించింది.

ఈ అపరాధ రుసుము న్యాయాధిపతి రద్దు చేయరు. ఆ న్యాయస్థానానికి ఎంతోమంది విరాళాలను పంపిస్తుంటారు. 'భర్త తోడు లేకుండా ఒంటరిగా కుటుంబాన్ని చూసుకుంటుండే తల్లులకు ఎవరికైనా ఈ డబ్బులను అందించండి అంటూ ముగ్గురు వ్యక్తులు విరాళాలను పంపించారు. ఆ డబ్బులతో ఈ అపరాధ రుసుముకు తగిన డబ్బులను తీసి, సదరు అపరాధ రుసుమును చెల్లించవలసినది' అంటూ న్యాయాధిపతి ఆనతిచ్చాడు.

- వీటిలో ఏ ఒక్కటీ చలనచిత్ర దృశ్యం కాదు. నిజంగానే న్యాయస్థానంలో జరిగిన సంఘటనలు. ఈ న్యాయాధిపతి వ్యాజ్యాలను విచారణ జరుపుతుండే దృశ్యాలు ఏవైనా వాట్సప్ వీడియో ద్వారా మీ చరవాణికి చేరుకుని, మిమ్మల్ని కన్నీటిపర్యంతం చేయవచ్చు. ఆ స్థాయికి ప్రపంచవ్యాప్తముగా సదరు న్యాయాధిపతి తీర్పులకు సంబంధించిన వీడియోలు షేర్ చేసుకోబడుతున్నాయి.

ఆ న్యాయాధిపతి పేరు ఫ్రాంక్ కాప్రియో. అమెరికాలోని రోడ్ ద్వీపం అనే ప్రావిడెన్స్ మునిసిపల్ కోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. ఒక చిన్న న్యాయస్థానంలో విధులను నిర్వహిస్తోన్న ఒక న్యాయమూర్తి యొక్క పేరు, సాధారణంగా ఆ ఊరును దాటి వేరెవ్వరికీ తెలిసే అవకాశం లేదు. అయితే 'ప్రపంచంలో అత్యంత దయగల న్యాయమూర్తి'గా పేరుప్రఖ్యాతులను పొందారు ఫ్రాంక్ కాప్రియో. సుమారు 40 సంవత్సరాలపాటు న్యాయాధిపతిగా విధులను నిర్వహించి, పదవీ విరమణ పొందిన ఫ్రాంక్ కాప్రియో, రెండు సంవత్సరాలకు ముందు, తమ 88 యేళ్ళ వయస్సులో ఇటీవల స్వర్గస్థులయ్యారు.

కాప్రియో తీర్పును చెబుతుండే దృశ్యాలు వీడియోలుగా దృశ్యీకరించబడి, ప్రప్రథమంగా ఒక లోకల్ టెలివిజన్‌లో ప్రసారం చేయబడింది. ఆ తరువాత అమెరికా పర్యంతం టెలివిజన్స్‌లో ప్రసారం చేయబడింది. సామాజిక మాధ్యమాలలో తరచుగా అప్‌లోడ్ చేయబడుతుండే ఆయన తీర్పు ఇస్తుండే దృశ్యాలను ప్రపంచవ్యాప్తంగా 100 కోట్లకు పైగా ప్రజలు చూశారు. న్యాయస్థానానికి వస్తుండేవారిని, గౌరవప్రదంగా, కరుణాపూరిత హృదయంతో చూస్తూ, వారిపట్ల దయ చూపించడం ఆయనకు అలవాటు. ఆయన ఏ ఒక్కరినీ దూషించలేదు; వాగ్వివాదం చేయలేదు; విచారణ పేరిట బెదిరించలేదు.

''ప్రజలు వేరే దారి లేని పరిస్థితులలో న్యాయస్థానానికి వస్తున్నారు. వారికి ఋజువర్తనతో కూడిన అనుభవాలను అందించాలి. వారి వ్యాజ్యాలను కరుణతో పరిశీలించాలి''అని చెప్పాడు కాప్రియో.

ఇటలీనుండి అమెరికాకు వలస వెళ్ళిన ఒక పేదకుటుంబంలో పుట్టాడు కాప్రియో. ఆయన తండ్రి ఇంటింటికి పాలను సరఫరా చేసే పనిని చేస్తుండేవాడు. ఎవరైనా రెండువారాలకు పైగా డబ్బులను చెల్లించకపోయినట్లయితే, వారికి పాలను అందివ్వడాన్ని నిలిపివేయమని సంస్థ ఆనతి ఇస్తుంటుంది. అయితే ఆ యా ఇళ్ళల్లో చిన్నారులు ఉన్నట్లయితే, కాప్రియో తండ్రి పాలసరఫరాను నిలిపేవాడు కాదట. తన జీతంలోని ఆ డబ్బులను చెల్లించి సంభాలించేవాడట. అత్యంత పేదరికంలో కూడ కరుణార్ద్ర హృదయంతో నడుచుకున్న తన తండ్రిని చూస్తూ పెరిగిన కాప్రియో, అదేవిధమైన కరుణార్ద్ర హృదయంతో జీవితపర్యంతం ప్రవర్తించారు.

''నేను ఈ ప్రపంచాన్ని మార్చాలని అనుకోవడం లేదు. కానీ, సాధారణ ప్రజలకు కరుణతో, ఋజువర్తనతో న్యాయస్థానంలో చూడబడుతుంటారనే భావనను నా దగ్గరకు వచ్చిన వారందరికీ అందించాలని ఆశపడుతున్నాన''ని చెప్పిన ఉన్నతమైన వ్యక్తి ఫ్రాంక్ కాప్రియో. ●



# గొప్పతనము యొక్క గుర్తింపులు ఇవే!

ఆసుపత్రిలో అత్యవసర చికిత్సా విభాగములో అనుమతించబడ్డాడు ఒక పెద్దాయన. మూడువారాలుగా ఆయనకు చికిత్స జరుగుతున్నప్పటికీ, ఆయనను చూసేందుకు ఆయన కుటుంబ సభ్యులలో ఏ ఒక్కరూ ఆసుపత్రికి రాలేదు. జ్ఞాపకశక్తిని కోల్పోతోన్న దశలోనున్న ఆ పెద్దాయనను చుట్టుప్రక్కలవారు తీసుకొచ్చి ఆసుపత్రిలో చేర్పించారని చెప్పబడింది.

ఏ ఒక్కరూ ఆయనను చూసేందుకు రాని పరిస్థితులలో, ఒక పావురం మాత్రం రోజూ ఆసుపత్రికి వస్తూ ఆయన పడుకున్న మంచానికి ప్రక్కనున్న కిటికీ బయట వాలి, ఆయననే ఆతృతతో చూస్తూ ఉంటుంది. కూతలు పెడుతుంటుంది. వరుసగా మూడురోజులపాటు ఈ విషయాన్ని గమనించిన పరిచారిక (నర్సు), ఏ.సి. గది అయినప్పటికీ, ఫర్వాలేదనుకుంటూ కిటికీని కాస్తంత తెరిచింది. అందుకోసమే ఎదురుచూస్తున్నట్లుగా ఆ పావురం ఎగురుకుంటూ లోపలకు వచ్చి ఆ పెద్దాయనపైన కూర్చుంది. కూతలు పెడుతూ, ఆయన కనులు తెరిచి చూస్తున్నాడా? లేదా? అనే విషయాన్ని గమనించసాగింది. ఎక్కువసేపు అది కూతలు పెట్టినప్పటికీ, ఆయన కళ్ళు తెరువలేదు. కాసేపటి తరువాత అది ఎగురుకుంటూ వెళ్ళిపోయింది.

ఆ తదనంతరం ఒక్కొక్కరోజు ఆ పావురం వచ్చి కిటికీకి అవతలివైపు వాలడం, దానిని చూడగానే పరిచారిక కిటికీని తెరవడం, ఆ పావురం ఎగురుకుంటూ వచ్చి, ఆ పెద్దాయనపై కూర్చుని కూతలు పెడుతుండటాన్ని చూడడం ఒక అలవాటుగా మారిపోయింది. ఒక వారం తదనంతరం, పావురం కూతలు పెడుతున్నప్పుడు ఆ పెద్దాయన కళ్ళు తెరిచి చూశాడు. వెంటనే ఆ పావురం అమితానందంతో ఆ గదిలో రెక్కలు ఆడించుకుంటూ కూతలు పెడుతుండగా, ఆయన పెదవులపై చిరునవ్వులు. మరలా ఆ పెద్దాయన మైకము స్థితికి చేరుకున్నాడు.

మందులతో ఆయన జ్ఞాపకశక్తిని మెరుగుపరుచలేని స్థితిలో, పావురం కూతలను విని ఆయన కళ్ళు తెరిచి చూడటం వైద్యులకు ఆశ్చర్యంగా అనిపించింది. ఆ పెద్దాయన ఇంటికి ఒకరిని పంపించి విచారణ జరిపారు. అప్పుడే నిజం అవగతమయ్యింది. కుటుంబ సభ్యులు లేకుండా ఒంటరిగా జీవిస్తోన్న ఆ పెద్దాయనకు, ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో అక్కడ ఎగురుతుండే పావురాల గుంపుకు ఆహారాన్ని, నీటిని అందించడం ఒక అలవాటుగా మారిపోయింది. ఆ పావురాల గుంపులోని ఒక పావురమే ఆయనను ఆసుపత్రికి తీసుకొచ్చినరోజు, ఆయనతోపాటు వచ్చింది. అప్పటినుంచి ఒక్కొక్కరోజు ఆయనను వెదుక్కుంటూ ఆసుపత్రికి వచ్చి, వెళ్ళడం మొదలుపెట్టింది.


ఇది సౌదీఅరేబియాలో జరిగిన నిజమైన సంఘటన. మనుషులను దాటుకుని పక్షులను, జంతువులను కూడ తమ మంచి పద్ధతులతో ఆకర్షించవచ్చు. అయితే మంచివారుగా నటిస్తుండేవారికి అది సాధ్యం

కాదు. నటనతో మనుషులను కూడ మోసం చేయవచ్చు. కానీ, పక్షులు - జంతువులు ఆ నటనను కనిపెట్టేస్తుంటాయి.

## అటువంటి గొప్ప వ్యక్తులను గుర్తించడం ఎలాగ?

- గొప్ప వ్యక్తులు తమను తాము గౌరవించుకుంటుంటారు. ఇతరులను కూడ గౌరవప్రదంగా చూస్తారు. మీ ఆకృతి, మీ యొక్క అలవాట్లు, మీరు తీసుకునే నిర్ణయాలు, చేసే పనులు, చేసే ప్రయత్నాలను చూస్తూ, మిమ్మల్ని విమర్శించడమో, తరుచుగా చులకనగా మాట్లాడటమో చేయరు.
- మిమ్మల్ని నమ్ముతూ, మీ బంధాన్ని గౌరవిస్తుండే సదరు గొప్ప వ్యక్తులు, ఎప్పుడూ మీతో నిజాయితీగా ప్రవర్తిస్తుంటారు. ముఖ్యమైన విషయాలకు సంబంధించి మీతో అబద్ధాలను చెప్పరు. మీతో మాత్రమే కాదు, వేరెవ్వరికీ అబద్ధాలను చెప్పరు. చిన్నప్పటి స్నేహితులతో ఇంకా కలగలసి ఉంటుంటారు. ఎందుకంటే నమ్మకమైన బంధాలే కొనసాగుతుంటాయి.
- ఆడంబరాలకో, ఖరీదైన బహుమతులకో లొంగిపోవడమేది జరుగదు. స్థాయిని అనుసరించి స్నేహితులను విభజించి చూడరు. నిరుపేద లేక ధనవంతుడో మనఃపూర్వకంగా ఎటువంటి తేడాలు లేకుండా కలసిపోతుంటారు. ప్రేమాభిమానాలు మాత్రమే వారి యొక్క ఎదురుచూపుగా ఉంటుంటుంది.
- వారిలో ఆత్మస్తుతి ఉండదు. తమకు లేని ఒక ప్రతిభ లేక స్థాయిని, తమకు ఉన్నట్లుగా నమ్మిస్తూ మోసం చేయరు. సామాజిక ఔన్నత్యం కోసం ఆడంబరాలకు చూపేందుకు ప్రయత్నించరు.
- ఎప్పుడూ నిరాశావహంతో మాట్లాడుతుండే మనుషులను తమ దగ్గరకు చేరనీయరు. దేనిని చూసినా భయపడరు. తమ మనస్సులోని విషయాలను ఓపెన్‌గా చెబుతుంటారు.
- వారు విజయవంతమైన వ్యక్తులుగా ఉంటుంటారు. స్వేచ్ఛగా ఆలోచిస్తుంటారు. 'ప్రత్యేకించిన ఒక వర్గంలోనే ఈయన కలసిపోతుంటాడు' వంటి అభిప్రాయాలు తమ గురించి ఏర్పడకుండా తగిన జాగ్రత్తలతో ఉంటుంటారు.
- కుటుంబానికీ, బంధాలకు వారు ప్రాధాన్యతను అందిస్తుంటారు. తమ కుటుంబాన్ని శ్రద్ధగా చూసుకుంటుండే అదే సమయంలో, ఒకరి యొక్క కుటుంబసభ్యుల యొక్క యోగక్షేమాలను కూడ అక్కరతో అడుగుతుంటారు.
- సంతోషకరమైన, సౌకర్యవంతమైన పరిస్థితులలో కొంత మంది స్నేహితులు ప్రక్కనే ఉంటూ, సమస్యలు ఎదురుపడగానే కనుమరుగైపోతుంటారు. అయితే గొప్ప వ్యక్తులు ఆవిధంగా ప్రవర్తించరు. క్లిష్టమైన పరిస్థితులలో, ఆదరణ అవసరమవుతుండే అటువంటి సందర్భాలలో వారు ప్రక్కనే ఉంటుంటారు. తమ పనులన్నింటినీ ప్రక్కనపెట్టి, ఆదరణను అందించేందుకు పరుగులు పెట్టుకుంటూ వస్తుంటారు.
- వారిలో ఈర్ష్యాద్వేషాలు అనే లక్షణాలే ఉండవు. స్నేహితుల సాధనలను మనసారా అభినందిస్తుంటారు. పరోక్షంగా ఏ ఒక్కరిని గురించి తప్పుగా మాట్లాడరు. చిన్న చిన్న సమస్యలను కూడ భూతాకారానికి మార్చేసి తగాదా పడరు. ఇతరులు చెప్పే విషయాలను అనుసరించి మిమ్మల్ని తప్పుగా అంచనా వేయరు. ●

# పాఠకుల స్పందన!



**ఒ**క ఉపాధ్యాయుడైన నేను, మీరు రూపుదిద్ది, అందించిన 'ప్రియమైన ఉపాధ్యాయులు' ప్రత్యేక సంచికను యాదృచ్ఛికంగా మా స్నేహితుని ఇంట్లో చూశాను. ఉపాధ్యాయులకు సంబంధించిన ఉపయుక్తమైన వ్యాసాలతో ఆ ప్రత్యేక సంచికను అపురూపంగా తీర్చిదిద్దారనే విషయం అతిశయోక్తి కాదు. ఇంతటి అద్భుతమైన పత్రికను అందిస్తున్న మీకు, మనఃస్ఫూర్తిగా కృతజ్ఞతాభివందనాలు.

*– గోగన శివయ్య,*
*విజయవాడ.*

**తే**టతెలుపు భావనలు, సెప్టెంబర్, 2025 ప్రత్యేక సంచిక 'ప్రియమైన ఉపాధ్యాయులు' మాసపత్రికను అందుకున్నాను. ఆ పత్రికలోని ఒక్కొక్క వ్యాసం అత్యంత ఆసక్తికరం అనేది నిజం. 'ఆదరాభిమానాలతో ఆత్మీయ అధ్యాపకులు', 'నమ్మకాన్ని నాటుతుండే ఉత్తమ అధ్యాపకుడు', 'తరగతి గదిని దాటి అధ్యాపకులు' అనే వ్యాసాలు నాకెంతగానో నచ్చాయి. ఒక్కొక్క ప్రత్యేక సంచికలో ఇలాంటి ఆసక్తికరమైన వ్యాసాలను అందించడానికి వెనుక, తేటతెలుపు సంపాదకవర్గం యొక్క కృషి ప్రశంసనీయం. ఇంతటి మంచి పత్రికను తెలుగు పాఠకులను అందిస్తోన్న రామ్‌రాజ్ కాటన్ యాజమాన్యానికి నా అభినందనలను తెలియజేస్తున్నాను.

*– పగడాల చంద్రకళ,*
*కరీంనగర్.*

**ఒ**క పాఠకునిగా 'తేటతెలుపు' వంటి అపురూపమైన మాసపత్రికను మాకు అందిస్తోన్న రామ్‌రాజ్ కాటన్ సంస్థకు హృదయపూర్వక అభినందనలు. ఒక్కొక్క నెల మీరు అందిస్తోన్న ప్రత్యేక సంచికలు భవిష్యతరాలకు కూడ ఉపయుక్తం.

*– దీవి నారాయణ శర్మ,*
*కడప.*



## విలువ తెలియదు!

ఒకతను తన ఖరీదైన కారును తమ ఇంటిముందు వీధిలో నిలిపాడు. సరిగ్గా అప్పుడు, అటువైపుకు వచ్చిన ఓ వీధికుక్క ఆ కారు చక్రంపై మూత్రవిసర్జన చేసింది. ఆ దృశ్యాన్ని చూసిన సదరు కారు యజమాని పగలబడి నవ్వాడు. ప్రక్కనే ఉన్న అతని మిత్రుడు బిత్తరపోయి, ''ఒక కోటి రూపాయల విలువైన కారును ఆ కుక్క అసహ్యం చేస్తుంటే, నువ్వెందుకు అలాగ నవ్వుతున్నావ్?''అని ప్రశ్నించాడు.

అందుకు ఆ కారు యజమాని ప్రశాంత వదనంతో, ''ఆ వీధికుక్క తన తెలివితేటలకు తగినవిధంగా ప్రవర్తించింది. దానికి ఈ కారు విలువ తెలియదు కదా! చెప్పినా దానికి అర్థమవుతుందా? ఈవిధంగానే జీవితంలో మీ యొక్క విలువ తెలియనివారు మిమ్మల్ని అవమానపరుస్తుంటారు. హేళన చేస్తుంటారు. అలాంటి వ్యక్తులను చిరునవ్వుతో దాటుకుని వెళ్ళాలి. ఆ విషయమై ఏమీ పట్టించుకోకూడదు''అని వివరించాడు.

## దిగ్భ్రాంతి పాఠం!

ఒక సంస్థ దారుణమైన నష్టాలలో కృంగిపోతుండగా, దానిని సరిచేసేవిధంగా ఉత్పత్తులను పెంచడం, ఖర్చులను తగ్గించడం అనే విషయాలపట్ల ఏ ఒక్కరూ ఆసక్తిని చూపించలేదు. ఆందోళనాభరితుడైపోయిన ఆ సంస్థ యజమాని, ఒక సలహాదారుని సహాయాన్ని కోరాడు. సదరు సలహాదారుడు ఆ సంస్థకు చెందిన ఉద్యోగులను, కార్మికులను పిలిపించి, ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులను గురించి ఒక పాఠాన్ని చెప్పాడు. ఆవిధంగా నాలుగువారాలపాటు స్టాక్ మార్కెట్‌ను గురించి బోధించడం జరిగింది. ఒక సంస్థ యొక్క రాబడి - ఖర్చుల లెక్కలను చూసి, ఆ సంస్థకు చెందిన వాటాలను తీసుకోవచ్చా? తీసుకోరాదా? అనే విషయంలో సదరు కార్మికులు, ఉద్యోగులు చక్కగా అర్థం చేసుకున్నారు.

అప్పుడు సదరు సలహాదారుడు, వాళ్ళందరికీ ఒక సంస్థ యొక్క రాబడి - ఖర్చుల లెక్కలను చూపించాడు. ఆ లెక్కలను గణించి చూసిన వాళ్ళందరూ ఏకస్వరంతో ఆ సంస్థ వాటాలను తీసుకోరాదని చెప్పారు. వారి మాటలను వినిన సలహాదారుడు, ''దురదృష్టవశాత్తు ఇది మీరు పనిచేస్తోన్న సంస్థకు చెందిన రాబడి - ఖర్చుల లెక్కలు. ఈ సంస్థ మూతబడితే మీ భవిష్యత్తు ప్రశ్నార్థకం. ఈ సంస్థ మూతబడకుండా ఉండాలంటే మనం ఏమి చేయాలలో చర్చించుదామా?''అని ప్రశ్నించాడు. ఆ తదనంతరం, పరిస్థితులన్నీ పాజిటివ్‌గా మారిపోయాయి.





## అంతరంగంలో ఉన్నాయి!

సోక్రటీజ్‌ను చూసేందుకు వచ్చిన ఒక జ్యోతిష్యుడు, ''ఒకరి ఆకృతిని చూడగానే, సదరు వ్యక్తి ఎటువంటివాడనే విషయాన్ని నేను సరిగ్గా చెప్పగలను''అని చెప్పి, సోక్రటీజ్ గురించి చెప్పడం మొదలుపెట్టాడు. ''మీ ముక్కును చూస్తుంటే, మీరు కోపిష్ఠి అని తెలుస్తోంది. మీ తలను చూస్తుంటే, మీరొక పేరాశపడే వ్యక్తిగా అనిపిస్తోంది. దవడ భాగాన్ని చూస్తుంటే, చెడు లక్షణాలు ఉన్నట్లుగా అనిపిస్తోంది. నోటిభాగాన్ని చూస్తుంటే, మీరొక ఈర్ష్యాపరునిగా అనిపిస్తోంది''అంటూ సోక్రటీజ్ గురించి ఆ జ్యోతిష్యుడు చెప్పగా, కోపంతో రగిలిపోయిన సోక్రటీజ్ శిష్యులు కొట్టేందుకు సిద్ధమయ్యారు. శిష్యులను శాంతించమని చెప్పిన సోక్రటీజ్ ''అతను చెప్పినవన్నీ ఒకవిధంగా నిజమే. అయితే, ఇలాంటి చెడులక్షణాలను అదుపులో పెట్టుకోగలిగిన శక్తియుక్తులు నాలో ఉన్నాయనే విషయాన్ని అతను చెప్పలేదు''అంటూ వివరించాడు. ఆ లక్షణమే సోక్రటీజ్‌ను గొప్పవ్యక్తిగా మార్చేసింది.

# పుణ్యం లెక్కలు!



రైల్వేస్టేషన్ నుంచి బయటకు వచ్చిన ఏడుకొండలు, ఆటోని పిలిచి, తను వెళ్ళాల్సిన చోటును గురించి చెప్పాడు. ''అక్కడకు వెళ్ళి, వెంటనే తరిగి వచ్చి ఇంకొక రైలును పట్టుకుని ఊరుకు వెళ్ళాలి''అని చెప్పాడు. ఆటోడ్రైవర్ 500 రూపాయలను అడగ్గా, ఇతను 300 రూపాయలను ఇస్తానని చెప్పాడు. కాసేపు ఆలోచించిన ఆటోడ్రైవర్, ''సరే, 400 రూపాయలు ఇవ్వండి''అంటూ బేరాన్ని ముగించి, ఆటోను స్టార్ట్ చేశాడు.

మార్గమధ్యంలో ఏడుకొండలుకు ఆకలిగా అనిపించడంతో, రహదారి ప్రక్కనున్న కొట్టు ముందు ఆటోను నిలుపమని చెప్పాడు. ఆటోడ్రైవర్‌ను కూడ అల్పాహారం తినేందుకు రమ్మని పిలిచాడు. భర్తను కోల్పోయిన ఒక పనిమనిషి అల్పాహారాన్ని అమ్ముతూ జీవితాన్ని కొన సాగిస్తున్న కొట్టు. ఇద్దరూ ఇడ్లీలు, అట్టులను తిన్నారు. పరిశుభ్రంగా, రుచిగా వండిన అల్పాహారం. ''ఎంత?''అని అడిగాడు ఏడుకొండలు. ఆమె 70 రూపాయలు అని చెప్పగా, ఏడుకొండలు 200 రూపాయల నోటును అందించాడు. ''ఈరోజు వ్యాపారం ఏమంతగా బాగా లేదు సార్. నా దగ్గర చిల్లర లేదండీ''అంటూ ఆ మహిళ చెప్పగా, ''నేను, రేపు ఇటువైపే వస్తానమ్మా. చిల్లర డబ్బులను అప్పుడు తీసుకుంటానులే''అని బదులిచ్చాడు ఏడుకొండలు.

''సార్, ఈరోజే ఊరుకు తిరిగి వెళ్ళాలని నాతో చెప్పారు. ఆవిడతో మాత్రం రేపు ఇటువైపుకు వచ్చి చిల్లరను తీసుకుంటానని చెబుతున్నారే?''అంటూ ఆటోడ్రైవర్ ప్రశ్నించాడు. అందుకు ఏడుకొండలు, ''సోదరా, బయట తినివున్నట్లయితే, ఖచ్చితంగా 200 రూపాయలకు పైనే ఖర్చు అయ్యేది. ఆవిధంగా భావించడంవల్ల 200 రూపాయలను ఇచ్చాను. ఆమెకు మనవల్ల కుదిరిన సాయం''అంటూ వివరించాడు. పయనం ముగియగానే ఏడుకొండలు 400 రూపాయలను అందివ్వగా, ఆటోడ్రైవర్ 100 రూపాయలను త్రిప్పి ఇచ్చాడు. ''300 రూపాయలు చాలు సార్. ఈ 100 రూపాయలు మీ దగ్గర ఉంటే, ఈ ఇడ్లీకొట్టు ఆవిడకు సాయం చేసినట్లుగా ఎవరికైనా సాయం చేస్తారు. మీ పుణ్యంలో నాకూ కొంత భాగం ఉండనీయండి సార్''అంటూ నమస్కరించాడు ఆటోడ్రైవర్. గొప్ప వ్యక్తులు అప్పుడప్పుడు కనిపిస్తుంటారు.


# రేపు అనేదే లేదు!

ఒక యువకుడు ఉద్యోగంలో చేరిన మొదటిరోజే, రాత్రి వరకు పని చేయడం వలన ఇంటికి వెళ్ళడం ఆలస్యమయ్యింది. ఆ యువకుడిని మేనేజర్ తన కారులో కూర్చోబెట్టి, అతడిని ఇంటి దగ్గర వదలిపెట్టేందుకు బయలుదేరాడు. ఆ యువకుని ఇల్లు, మేనేజర్ ఇంటిని దాటి ఇంకొక ఐదు కిలోమీటర్లు దూరంలో ఉంది. అందుకు సదరు యువకుడు, ''సార్, మీకెందుకు ఈ శ్రమ? నేను త్వరగా ఇంటికి బయలుదేరుతాను. మీరు నన్నొదిలి ఇంటికి చేరుకోవడం ఆలస్యమవుతుంది. నేను మీ నిద్రను చెడగొట్టినట్లవుతుంది''అని విచారవదనంతో చెప్పాడు. వెంటనే ఆ మేనేజర్, ''నేను ఇంటికెళ్ళగానే వెంటనే నిద్రపోను. నేను చదవాల్సినవి కొన్ని ఉంటుంటాయి''అని బదులిచ్చాడు. ''ఏం చెబుతున్నార్ సార్?'' అంటూ సదరు యువకుడు విభ్రాంతికి లోనయ్యాడు.



''అవును, ఈరోజు చేసిన పని కాస్తంత గందరగోళంగా అనిపించింది. దానికి సంబంధించిన స్పష్టత కోసం కాసేపు చదవాలి. అప్పుడే నాకు నిద్రపడుతుంది. ఎక్కువమంది అన్ని పనులను రేపటికి అంటూ వాయిదా వేస్తుంటారు. ఎప్పుడూ రేపటిరోజులోనే జీవిస్తుంటారు. ఈరోజున వారు జీవించడమే లేదు. ఎంతటి నీరవనిస్సత్తువలతో ఉన్నప్పటికీ, నేను ఏ ఒక్క పనిని రేపటికి వాయిదా వేయను.''అంటూ బదులిచ్చాడు మేనేజర్.

ఆరోజు, సదరు యువకుడు ఓ కొత్త పాఠాన్ని నేర్చుకున్నాడు.



# ఔదార్యము గొప్పతనము

గొప్ప వ్యక్తులు అందరిలో కరుణార్ద్రపూరిత గుణం ఉంటుం టుంది. దానిని దాటి ఇంకా ఏ యే లక్షణాలు వారిలో ఉంటా యనే విషయాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోవచ్చు. రండి :

- అందరూ చెబుతుండే అభిప్రాయాలను, వారు హృదయపూర్వ కముగా వింటుంటారు. 'ఇతను ఈ కారణం వల్లనే ఈవిధంగా చెబుతున్నాడు'అంటూ ఏ ఒక్క విషయాన్ని గురించి లేనిపోని అభిప్రాయాలను జోడించరు.
- జీవితంలో ఎదురవుతుండే అన్ని విషయాలను ఋజువర్తన దృక్కోణంతోనే చూస్తుంటారు. ఎటువంటి విషయం జరిగినప్ప టికీ అందులోనున్న మంచి విషయాన్నే వారు గమనిస్తుంటారు. క్లిష్టమైన పరిస్థితులలో కూడ ఆ యా సమస్యలకు సంబంధించిన వ్యథలను తామే భరిస్తూ, తోటివారిని అలాంటి సమస్యలు పీడించ కుండా ఉండేందుకు తగిన పరిష్కారాలను ఆలోచిస్తుంటారు.
- కీర్తిప్రతిష్టలు, గౌరవమర్యాదలు నిత్యం తమకే లభిస్తుండాలని ఆశించరు. ఇతరులూ గుర్తించబడేవిధంగా వారికి తగిన అవకాశా లను కల్పిస్తూ, తాము ఒకప్రక్కన నిలబడి గమనిస్తుంటారు.
- తాము మాట్లాడటంకంటే, ఎదుటివారి మాటలకు ఏమాత్రం అడ్డుపడకుండా వింటుంటారు. ఎదుటివారి అభిప్రాయాలను, వారు చెబుతుండే విషయాలను శ్రద్ధగా వింటుంటారు.
- అందరూ తమను ఇష్టపడాలనే విషయం కోసం కొంతమంది ఒక్కొక్కచోట, అందుకు తగినవిధంగా నటిస్తుంటారు. అక్కడ తమకు కావలసిన పనుల కోసం తమ సహజ లక్షణాలను మార్చేసు కుంటుంటారు. ఉన్నతమైన వ్యక్తులు ఆవిధంగా ఉండరు. ఎదుటి వారితో తమ అభిప్రాయభేదాలను, వారి యొక్క కార్యనిర్వహణ పట్ల తమ యొక్క అభిప్రాయాలను సున్నితమైన మాటలతో అవగతం చేస్తుంటారు. అలాగే తమ సహజ ప్రవర్తనలో ఏ మాత్రం మార్పు లేకుండా ఉంటుంటారు.
- నిబంధనలు లేని ప్రేమాభిమానాలను కురిపిస్తుంటారు. వారు అమితమైన సహనాన్ని కలిగివుంటారు. అవధులులేని కరుణను వ్యక్తీకరిస్తుంటారు. అందరికీ తమ వీలైనంతగా ఆప్యాయతాను రాగాలను పంచుతుంటారు.
- వారు మాట్లాడే మాటలకు, చేసే పనులకు ఎటువంటి భేదాలు ఉండవు. ఎదుటివారికి ఎటువంటి హితబోధను చేస్తుంటారో, అదేవిధంగా వారి యొక్క జీవనశైలి కొనసాగుతుంటుంది.
- ఇచ్చినమాటను నెరవేర్చుతుంటారు. ఎవరికైనాసరే విశ్వసనీయ మైన మాటలతో నమ్మకాన్ని కలిగించి, ఆ తరువాత ఏమరు పాటుకు గురిచేయరు. ఏ ఒక్కరినీ మోసం చేయరు.
- ఏదైనా సమస్య ఎదురైనప్పుడు, ''మీ వల్లనే నేను బాధింపుకు లోనవుతున్నాను''అంటూ ఎదుటివారిపై నిందారోపణ చేయడ మనేది జరుగదు. 'ఈ సమస్య ఎదురుపడటానికి వెనుక నేను ఏవిధమైన కారణకర్తను?'అంటూ పరీక్షించి, ఆ యా సమస్య లను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తుంటారు.
- ఇతరులు తమకు చెప్పిన రహస్యాలను, ఎట్టి పరిస్థితులలో వేరెవ్వరికీ చెప్పరు. సదరు రహస్యాలను చెప్పిన వ్యక్తులు తమ పట్ల కలిగివున్న నమ్మకాన్ని స్థిరంగా ఉంచుతుంటారు.
- బంధువులు లేక స్నేహితులతో కలసి ఎక్కడికైనా వెళ్తున్నప్పుడు, వారికి ఆకలిగా అనిపిస్తోందా? వేరే ఏమైనా అవసరాలు ఉన్నాయా? అందరూ భద్రంగా ఉన్నారా? అంటూ అన్ని విష యాలను పట్టించుకుని, తగిన సమయానికి, తగినవిధముగా సాయపడుతుంటారు.
- తనకు ఏమేమి కావాలనే విషయాలను గురించి పట్టించుకో కుండా, ఎదుటివారికి కావలసిన విషయాలను గురించి పట్టించు కోవడమే గొప్ప వ్యక్తుల యొక్క మొదటిపనిగా ఉంటుం టుంది. అ విషయంలో వారు వెనక్కితగ్గరు.
- తమను గురించిన విమర్శలను, ఇతరుల ఎగతాళి మాటలను, నీచపు మాటలను చిరునవ్వులతో ఎదుర్కొంటుంటారు. ●



# తగిన భద్రతతో వేడుక చేసుకోండి దీపావళి!

- పిల్లల వయస్సుకు తగినవిధంగా టపాసులను కొనండి. పెద్దలు కాల్చుతుండే టపాసులను పిల్లలకు కొనివ్వరాదు. పిల్లలు, టపాసులను కాల్చుతున్నప్పుడు ప్రక్కనేవుంటూ గమనిస్తుండాలి.
- నాణ్యతలేని డూప్లికేట్ టపాసులను కొనవద్దు. అవి సరిగ్గా ప్రేలకుండా మీ డబ్బులను వృథా చేస్తుంటాయి. లేకపోతే ఎదురు చూడనప్పుడు ప్రేలుతూ ప్రమాదాలకు గురిచేస్తుంటాయి.
- విపరీతమైన శబ్దాలను కలిగిస్తుండే టపాసులను కొనవద్దు. అవి మీ యొక్క చెవులకు ప్రమాదకరం. మీ ఇంట్లో, మీ ప్రక్క ఇళ్ళల్లో ఉంటుండే వయోవృద్ధులని, అనారోగ్య సమస్యలతో బాధలు పడుతుండేవారిని, చిన్నారులను ఇబ్బంది పెడుతుంటాయి.
- ఒక్కొక్క దీపావళి పండుగకు కొత్త కొత్త టపాసులు పరిచయం చేయబడుతుంటాయి. వాటిని ఏవిధంగా పేల్చాలనే విషయమై, సదరు అట్టడబ్బాలపై తగిన సూచనలు ఉంటాయి. ఆ సూచనలను శ్రద్ధగా చదవాలి. లేకపోతే ప్రమాదకరం.
- బాగా వదులుగా వుండే దుస్తులను ధరించి టపాసులను కాల్చవద్దు. నైలాన్, పట్టువస్త్రాలు, గాలికి ఆడుతుండే దుస్తులను ధరించరాదు. నూలు దుస్తులే తగిన భద్రతను అందిస్తుంటాయి.
- కర్మాగారాలు, గుడిసెలు ఉన్న ప్రాంతాలు, పెట్రోల్ బంకులు, ఆసుపత్రులకు ప్రక్కనే టపాసులను కాల్చకూడదు. రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతాలు, వాహనాల రాకపోకలు అధికంగా ఉంటుండే రహదారులలో టపాసులను కాల్చడం మంచిది కాదు.
- టపాసులు లేక మతాబులను కాల్చేందుకు పొడవుగా వుంటుండే అగరువత్తులను లేక పొడవైన కమ్మీవున్న మతాబులను ఉపయోగించడం ఉత్తమం. టపాసులను కాల్చుతున్నప్పుడు, తలను బాగా వంచుతూ, ముఖాన్ని టపాసులకు దగ్గరగా ఉండేవిధంగా పెట్టుకుని కాల్చడం ప్రమాదకరం.
- రాకెట్ టపాసులను కొంతమంది సీసాలో పెట్టి పేల్చుతుంటారు. అది తప్పు. పొరపాటున సీసా పగిలినట్లయితే, ఎగిరిపడుతుండే సీసా గాజుముక్కలు మనలను గాయపరుచవచ్చు.
- పాదాలకు చెప్పులను లేక బూట్లను ధరించి టపాసులను పేల్చాలి. ఎవరైనా కాల్చి, అరకొరగా కాలుతోన్న టపాసులు చెప్పులు లేక బూట్లను ధరించని పాదాలను గాయపరిచే ప్రమాదం ఉంటుంది.
- ఎటువంటి టపాసులనైనా చేతులతో పట్టుకుని పేల్చడం తగదు. చేతులకు శానిటైజర్‌ను పూసుకుని దీపాలను వెలిగించడం, టపాసులను వెలిగించడం తగదు. ఒకవేళ ఆవిధంగా చేసినట్లయితే, చేతులకు మంటలు అంటుకునే ప్రమాదం ఉంటుంది.
- విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగల సమీపంలో బాణసంచాను పేల్చకూడదు.
- డ్రైనేజీల వద్ద టపాసులను పేల్చడం ప్రమాదకరం. వాటి నుంచి కొన్ని రసాయనాలు వెలువడే ప్రమాదం ఉంటుంది. అటువంటి రసాయనాలు వెలువడుతోన్న చోట టపాసులను కాల్చడం అత్యంత ప్రమాదకరం.
- టపాసులను కాల్చుతున్నప్పుడు ప్రథమ చికిత్స వస్తువులను అందుబాటులో పెట్టుకోవాలి. అలాగే ఒక బక్కెట్ నీళ్ళను అందుబాటులో పెట్టుకోవాలి.
- టపాసులను కాల్చుతున్నప్పుడు, కళ్లజోడును పెట్టుకోవడం మంచిది. తద్వారా కళ్ళకు రక్షణ కల్పించినట్లవుతుంది.
- పర్యావరణ హితమైన పదార్థాలతో చేసిన టపాసులను కొనుక్కుని, కాల్చితే మంచిది.
- శ్వాసక్రియ సమస్యలు ఉన్నవారు, టపాసులను కాల్చుతోన్న చోటు నుంచి సాధ్యమైనంత దూరంలో ఉండటం మంచిది.
- పేలకుండా ఆగిపోయిన టపాసులను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయరాదు. అవి అకస్మాత్తుగా పేలినట్లయితే, గాయపడే ప్రమాదం ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.
- ఎమర్జెన్సీ టోల్‌ఫ్రీ నెంబర్స్‌ను ఖచ్చితంగా గుర్తుంచుకోవాలి. ఉదాహరణకు ఫైర్ ఇంజిన్ - 101, అంబులెన్స్ - 108 వంటి నెంబర్స్‌ను ఖచ్చితంగా గుర్తుంచుకోవాలి. తగిన జాగ్రత్తలను పాటిస్తూ ఈ దీపావళిని ఆనందంగా జరుపుకుందాం.



# విజయంతో లభిస్తుండే గొప్పతనం!

తను రూపొందించిన ఒక పరికరాన్ని ప్రపంచవ్యాప్తంగా కొన్ని కోట్లమంది ఉపయోగిస్తున్నప్పుడు, దానిని రూపొందించిన వ్యక్తి సంతోషించడమనేది సహజమైన విషయం. అయితే మిఖాయిల్ కలాష్నికోవ్ తమ జీవితపు చివరిరోజులలో అత్యంత మానసిక వేదనతో గడిపారు. కారణం ఆయన రూపొందించిన ఏ.కె.47 అంటూ పేరు పెట్టబడిన తుపాకీ.

రెండవ ప్రపంచయుద్ధంలో జర్మనీకి చెందిన నాజీసైనిక దళాలను ఓడించి రష్యా విజయాన్ని సాధించింది. అయినప్పటికీ, రష్యా సైనిక దళాల దగ్గర తగినన్ని ఆయుధాలు లేవనే విషయాన్ని రష్యన్ మాజీ సైనికవీరుడైన మిఖాయిల్ కలాష్నికోవ్ గ్రహించాడు. సాధారణమైన తుపాకీలాగ ఒక్కొక్కసారి బుల్లెట్‌ను పెడుతూ కాల్చవలసిన ఆవశ్యకత లేకుండా ఒక యాంత్రిక తుపాకీయైన ఏ.కె.47 తుపాకీని ఆయన రూపొందించాడు. 1947 వ సంవత్సరంలో కనిపెట్టబడి, ఆటోమేటిక్ కలాష్నికోవ్ అనే పేరు పెట్టబడటం వలన, అది సంక్షిప్తంగా ఏ.కె.47 అంటూ పిలువబడింది.

బరువు తక్కువగా ఉండటం వలన, ఒక సైనికవీరుడు విడిగా దానిని చేత్తో పట్టుకుని పేల్చవచ్చు. అదే సమయంలో ఒక పెద్ద మిషిన్‌గన్ ఏర్పరిచే స్థాయికి ధ్వంసాన్ని ఈ తుపాకీ కూడ కలిగిస్తుంటుంది. ఒక నిముషంలో నూరు రౌండ్లు వరకు పేల్చవచ్చుననేది దీనిని ఒక ప్రమాదకరమైన తుపాకీగా మార్చేసింది. తత్ఫలితంగా ఈ తుపాకీకి డిమాండ్ పెరిగింది. ప్రారంభంలో రష్యా సైనికదళాలే ఉపయోగించిన ఈ తుపాకీ, అత్యంత వేగంగా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు ఇష్టపడుతూ కొనుక్కునే తుపాకీలాగ మారిపోయింది. కొన్ని సంవత్సరాలలో ఈ పరికరం మరింతగా మెరుగుపరుచబడి సైనికదళాలకు అందించబడ్డాయి. అవి మరింత భయంకరమైన హత్యా ఆయుధాలుగా మారిపోయాయి. 2004 వ సంవత్సరంలో సేకరించిన వివరాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సైనికదళాలు 50 కోట్ల తుపాకీలను కలిగివుండగా, అందులో 10 కోట్లు ఏ.కె.47 రకపు తుపాకులే. తత్ఫలితంగా ఈ తుపాకీకి గిన్నిస్ సాధనల పుస్తకంలో కూడ స్థానం లభించింది.

గత 77 సంవత్సరాలుగా ప్రపంచంలో పలు యుద్ధాలలో ఇది ఉపయోగించబడింది. కవచవాహన దాడి, విమాన దాడి మరియు రాకెట్ దాడి వంటి ఇతరు ఆయుధాల దాడులకంటే, అధికమైన సంఖ్యలో మరణాలకు కారణం ఈ ఏ.కె.47 తుపాకులే. ఒక్కొక్క సంవత్సరం దీని బుల్లెట్‌లు సుమారు రెండున్నర లక్షలమందిని బలితీసుకుంటున్నాయని గణాంక వివరాలు తెలియజేస్తున్నాయి.

పలు దేశాలలో సైనికదళాలు మాత్రమే కాకుండా, తీవ్రవాదులు ఈ తుపాకులను ఉపయోగించడం మొదలుపెట్టారు. బ్లాక్‌మార్కెట్లో సర్వసాధారణముగా విక్రయించబడుతుండే తుపాకీ అనే పేరును పొందింది. తమ దేశానికి రక్షణను కల్పించేందుకు రూపొందించిన తుపాకీ, ఈవిధంగా తీవ్రవాదులు కూడ ఉపయోగించే తుపాకీలాగ మారిపోయిందే అనుకుంటూ కలాష్నికోవ్ అత్యంత వేదన చెందారు.



ప్రారంభదశలో ''నా ఆవిష్కరణ గురించి నేను గర్విస్తున్నాను. కానీ, దానిని తప్పుగా ఉపయోగించడానికి రాజకీయ నాయకులే ప్రధాన కారణం. సమాధానపడే అవకాశాలను వదిలేసి, వారే హింసాత్మక నిర్ణయాలను తీసుకుంటున్నారు''అని చెప్పాడాయన.

2013, డిసెంబర్‌లో చనిపోయిన ఆయన, అంత్యదశలో తీవ్ర మైన మానసిక వేదనకు గురయ్యారు. 'నేను కనిపెట్టిన తుపాకీ ఇంతగా రక్తాన్ని చిందించే ప్రముఖ ఆయుధంగా మారుతుందని నేను ఏ మాత్రం ఊహించలేకపోయాను. నా దేశాన్ని కాపాడేందుకే నేను దీనిని తయారుచేశాను. నేడు ఈ తుపాకులు తీవ్రవాదుల చేతులకు చేరుతున్నాయి. నేను దేవుడిని అమితంగా విశ్వసించే భక్తుడను. ఎంతో మంది మరణాలకు నేను కారణకర్తగా మారిపోయాను. ఒక్కొక్క మరణం గురించి విన్నప్పుడు నా మనస్సును వేదన, ముల్లులాగ గుచ్చుతుంటుంది. మనుషుల మనస్సులలో ఎందుకు ఇంతటి పేరాశ, ఈర్ష్యాద్వేషాలు, మూర్ఖత్వం తలెత్తుతోంది?''అని వేదనతో చెప్పారు. 94 యేళ్ళ వయస్సు వరకు జీవించారు. తను కనిపెట్టినదాని విష యమై వేదనతో చర్చికి ఒక క్షమాపణ ఉత్తరాన్ని వ్రాశారు. ఆ ఉత్తరంలో తను తయారుచేసిన ఎన్నో ప్రాణాలను బలితీసుకుంటున్నదనే విషయాన్ని వింటున్న తరువాత తన మనస్సు 'ఆధ్యాత్మిక వేదన'లో మునిగిపోతున్నట్లుగా పేర్కొన్నారు. రష్యారాజధాని మాస్కోలో కలాష్ని కోవ్ జ్ఞాపక చిహ్నంగా 30 అడుగుల విగ్రహం ఆవిష్కరించబడింది.



ఒక వ్యాపారమో లేక ఉద్యోగమో మనకు ఆదాయాన్ని అందిం చడంతోపాటు ఉన్నతిని కూడ అందించాలి. ఆవిధమైన ఉన్న తిని అందుకున్నప్పుడు ఏవిధంగా ప్రవర్తించాలనే విషయాన్ని గురించి మేధావులు చెప్పిన సూచనలు :

- ఒక వృత్తి అనేది ప్రజల యొక్క ఏదో ఒక అవసరాన్ని పూర్తి చేసేది లేక ఒక సమస్యకు పరిష్కారాన్ని అందించేదిగా ఉంటుంది. ఒక వృత్తిని చేస్తుండేవారు, అన్ని విషయాలను తమ దృక్కోణంలో మాత్రమే చూడకుండా, ఇతరుల దృక్కోణంలో కూడ చూడాలి. వాడకందారులు, కార్మికులు అంటూ అందరి పరిశీలనలు వృత్తిని చేస్తుండే ప్రతి ఒక్కరికీ అత్యంతావశ్యకం.

- భవిష్యత్తు ఎలాగ ఉంటుందనే విషయాన్ని అంచనా వేయాలి. కొత్త కొత్త అనుభవాలకు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. జీవితంలో, వృత్తిలో అదే సంతృప్తిని అందిస్తుంటుంది.

- విజయాన్ని అందుకోవాలనే ఆతృత, ఆ దిశగా లక్ష్యం ఉండాలి. ఎదుటివారికి దేనిని గురించి నిరూపించాల్సిన అవ సరం లేదు. మీకు, మీ యొక్క ప్రతిభను నిరూపిస్తే చాలు.

- 'ఇన్ని గంటలకుపైగా పని చేసినట్లయితే, చక్కగా పని చేసేందుకు కుదరదు'అంటూ ఒక లెక్కను చెబుతుంటారు. ఆ ప్రతిభ ఒక్కొక్కరికి విభిన్నంగా ఉంటుంటుంది. విజయవంత మైన నిర్వాహకులు కఠోరశ్రమతో, చురుకుదనంతో పనులను చేస్తుం టారు. మనకంటే ప్రతిభావంతులతో పోటీ పడుతున్నప్పుడు, మన యొక్క కఠోరశ్రమ దానికి సరిసమంగా ఉంటుంటుంది.

- ఆదాయం పెరుగుతున్నకొలదీ ఇంటిముందు నాలుగైదు కారులు, విదేశీయాత్రలు, ఆడంబర జీవనశైలి అంటూ మారి పోవడం ధనవంతుల జీవనశైలి కాదు. డబ్బు అనేది బహుమతి కాదు; అది ఒకవిధమైన బాధ్యత. దాని ద్వారా వృత్తిని విస్తరించు కుంటూ, ఇంకా నాణ్యమైన ఉత్పత్తులను అందించడం, ఇంకా పలువురికి ఉద్యోగ అవకాశాలను కల్పించడం, సమాజానికి తగిన సేవలను అందించడం ద్వారా డబ్బులకు తగిన విలువను అందించినట్లవుతుంది.

- డబ్బుతో కలసి అణకువ కూడ ఉండాలి. విజయం వస్తుంది, పోతుంటుంది. కానీ, ఎదుటివారిని గౌరవప్రదంగా చూడ టమనే విషయాన్ని మరువరాదు. ఎదుటివారి ఆత్మగౌరవాన్ని గౌరవించాలి. ఏ ఒక్కరినీ తక్కువగా అంచనా వేయకూడదు.

- మన విజయాలను సాధనలుగా భావించవచ్చు. అదే విధంగా, ఎదుటివారి విజయాలను చూస్తూ సంతోషించాలి. ఎదుటివారికి తగిన సాయాలను చేస్తూ, సమిష్టిగా కృషి చేస్తూ విజయాలను సాధించినప్పుడు లభిస్తుండే మానసిక తృప్తి అత్యున్నతమైనది. ●



# ఉన్నతస్థాయిని అందించే తీయనైన మార్పులు!

ఇంట్లో, బంధువుల మధ్య, స్నేహితుల బృందం మధ్య, కార్యాలయంలో, పారిశ్రామిక పనులను చేస్తోన్న ప్రదేశంలో, వ్యాపారం చేస్తోన్న ప్రాంతాలలో అంటూ అందరూ, తమను తాము గొప్ప వ్యక్తులుగా చూపించుకోవాలని ఆశపడుతుంటారు. అందుకు తగినవిధంగా జీవితాన్ని మార్చేసుకోవడం ఎలాగ?!

❖ మీరు, ఎటువంటి వ్యక్తి అనే విషయాన్ని అవగతం చేస్తుండేది మీ యొక్క వదనం కాదు, నాలుకే! మాట్లాడుతుండే మాటల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మాటలు ప్రేమాభిమానాలను వ్యక్తీకరిస్తుంటాయి; కోపావేశాలను వ్యక్తీకరిస్తుంటాయి; మాటలు ఒకరిని గౌరవప్రదంగా చూపిస్తుంటాయి; అవమానపరుస్తుంటాయి. ఏ విషయానికి సంబంధించినప్పటికీ, మాట్లాడేముందు బాగా ఆలోచించాలి.

❖ మార్పులను మనసారా స్వీకరించండి. అవి పాజిటివ్ అయిన మార్పులేనా అనే విషయాన్ని గమనించండి. నిత్యం మారుతూనే ఉంటుంటే ఈ ప్రపంచంలో, 'నేను ఈవిధంగానే ఉంటాను' అంటూ మంకుపట్టుతో ఉంటే, మిమ్మల్ని ఎవ్వరూ పట్టించుకోరు.

❖ భయంగా అనిపించినప్పటికీ, కొత్త విషయాలను ప్రయత్నించేందుకు ఏమాత్రం వెనక్కి తగ్గవద్దు. అదే మిమ్మల్ని నిత్యవిద్యార్థి వలె మార్చేస్తుంటుంది. వినూత్న అనుభవాలను పొందడం ద్వారా మనస్సు యువప్రాయానికి చేరుకుంటుంది.

❖ ఎట్టి పరిస్థితులలో కృతజ్ఞత భావాన్ని వదిలేయకూడదు. కృతజ్ఞత భావంతో సాయం చేసినవారిని గుర్తుచేసుకోవడం, మనఃస్ఫూర్తిగా కృతజ్ఞతలను తెలియజేయడం మిమ్మల్ని ఒక గొప్ప వ్యక్తిగా మార్చేస్తుంటుంది. కృతజ్ఞత భావన ఉంటుండే మనస్సులో ఈర్ష్యా ద్వేషాలకు చోటు ఉండదు.

❖ మంచికి, చెడుకు మధ్యగల సరిహద్దు రేఖను తెలుసుకోండి. ఎప్పుడూ సరైన మంచి పనులనే చేయండి. ఎవ్వరూ చూడని ప్రదేశాలలో కూడ ఎటువంటి తప్పుడు పనులను చేయరాదు.

❖ ఒక్కొక్కరికి కొన్ని కొన్ని ప్రతిభాపాటవాలు మరియు ప్రత్యేక లక్షణాలు బహుమతులు వలె అందుతుంటాయి. వాటికి వృథా చేయవద్దు. ఆ యా ప్రతిభాపాటవాలను మెరుగుపరుచుకోవాలి.

❖ అదేసమయంలో మీ యొక్క బలహీనతలు ఏమిటనే విషయాన్ని కూడ గుర్తించండి. ఆ యా బలహీనతలను సరిచేసుకోవడం మంచిది. ఈ విషయమై ఎవరి సాయమైనా అవసరమైనట్లయితే, సదరు వ్యక్తులను సాయాన్ని అడగడంలో ఏమాత్రం వెనక్కి తగ్గొద్దు. బలహీనతలు తక్కువగా ఉన్నప్పుడే మీ యొక్క పురోభివృద్ధి సుసాధ్యమవుతుంటుంది.


❖ సాయాలను చేయడంలో ఒక హీరో మాదిరిగా ఉండండి. పోట్లాడటం అనేది హీరోయిజం కాదు. ఒక వయోవృద్ధుడు శ్రమపడుతూ మోసుకొస్తోన్న పెట్టెను తీసుకుని, కొంచెం దూరం మోస్తూ అందివ్వడం, ఎదురుగా వస్తోన్న ఒకరి కోసం తలుపును తెరవడం, కష్టాలలోనున్న ఒక స్నేహితుని సమస్యలను విని, అందుకు తగిన పరిష్కారాలను సూచిస్తూ, స్వాంతన పరచడం అంటూ... ఇవీన్నీ హీరోయిజం.

❖ మనకు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు, మనం ఏదైనా సాధనను చేసినప్పుడు ఆ యా విషయాలన్నింటినీ ఇతరులు చెవియొగ్గి వినాలని ఆశిస్తుంటాము. ఇదే అభిప్రాయం అందరి మనస్సులలో ఉంటుంది కదా! కాబట్టి, ఎదుటివారు చెబుతుండే విషయాలను చెవియొగ్గి వినండి. కష్టాలకు స్వాంతన వచనాలను, సాధనలకు అభినందనలను తెలియజేయండి.

❖ ఏ విషయంపట్లనైనా ఆసక్తిని చూపించే వ్యక్తిగా ఉండండి. ఒకరు, మీతో మాట్లాడుతున్నప్పుడు, చరవాణి పరికరాన్ని చూస్తూ, ఆసక్తి లేకుండా అతని మాటలను వింటుండటం నాగరికత కాదు. వదనంలో చిరునవ్వులతో మాట్లాడేందుకు ప్రయత్నించండి. ప్రశాంతమైన మనస్సుతోనే మంచి నిర్ణయాలను తీసుకుంటారు. ●



Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 &
Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL



Inners for Winners
RAMRAJ
VESTS
BRIEFS • TRUNKS
SCAN QR CODE FOR
STORE LOCATION
SUKRA SUPER FINE COTTON VESTS
ROMEX SUPERIOR BANIANS
RISE-UP PREMIUM BANIANS
ACOSTE LUXURY INNERWEARS
Breeze Eye Let Vests
WinStripe STRIPED BANIANS
ARCHERY GYM VEST
COMPACT PREMIUM COTTON RIB VESTS
LITTLE STARS KIDS INNERWEARS
Available at Ramraj Showrooms and All Leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

Theata Telupu Monthly - Postal Registration No.TN/TRU/29/2023-2025. Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing : 01-10-2025. Posted at Tirupur BPC on 5th of every month.

